APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | మంగళవారం | 17 ఫిబ్రవరి 2026 | సంపుటి : 17 | సంచిక : 150 | పేజీలు : 12 | వెల : 5/-



## చిరంజీవి భుజానికి సర్జరీ

2లో



## కేంద్ర నిధులపై దృష్టి పెట్టండి

అధికారులకు సిఎస్ ఆదేశాలు

2లో

# నేడు బాపు పుట్టిన రోజు



- తెలంగాణ వ్యాప్తంగా వేడుకల నిర్వహణకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం
- 72 కిలోల కేక్ కట్ చేసి సంబరాలకు ఏర్పాట్లు చేస్తున్న గులాబీ బలగం
- రాష్ట్ర వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం

2లో

# రష్యా చేతిలో బంగారం!

- రష్యన్ రూబుల్ కరెన్సీతోనే ధరలు పెరుగుదల
- డాలర్‌తో వ్యాపారం చేస్తే పసిడి రేట్లు దిగువకు!
- అంతర్జాతీయ నిపుణుల అభిప్రాయం వెల్లడి
- లేదంటే మరింత పెరిగే అవకాశం ఉంటుందని ఆందోళన

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

అంతర్జాతీయ పరిస్థితులు బంగారాన్ని కంట్రోల్ చేస్తున్నాయి. రష్యా రూబుల్‌తో వ్యాపారం కారణంగా పరిస్థతి దిగజారిందని అంటున్నరు. తిరిగి రష్యా డాలర్‌తో వ్యాపారాన్ని పునరుద్దరిస్తేనే బంగారం రేట్లు దిగి వస్తాయని అంటున్నారు. బంగారం అంటే ఇష్టపడేవారికి పండగలాంటి అంచనాను నిపుణులు వెలువరించారు. ఇప్పుడు 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.లక్షన్నర పైగా ఉండగా, ఇది రూ.లక్ష లోపునకు రావచ్చని.. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 5,000 డాలర్ల వద్ద కదలాడుతుండగా, 3,000 డాలర్లకు దిగిరావచ్చని అంచనా వేస్తున్నారు. రష్యా కనుక అమెరికా డాలర్లలో

మిగతా 2వ పేజీలో...





## జెఇఇ మెయిన్ ఫలితాల విడుదల

- వందశాతంతో సత్తా చాటిన ముగ్గురు తెలుగు విద్యార్థులు
- ఏపీ నుంచి ఇద్దరు, తెలంగాణ నుంచి ఒక విద్యార్థి ప్రతిభ
- మొత్తంగా 12మందికి 100 పర్సంటైల్ స్కోరు

2లో



## శబరిమలలో మహిళలకు ప్రవేశం

- విచారణకు 9మంది న్యాయమూర్తులతో ధర్మాసనం
- ఏప్రిల్ 7 నుంచి ఏప్రిల్ 22 వరకు సుప్రీం విచారణ

2లో



## రాజస్థాన్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

- ఏడుగురు సజీవ దహనం

2లో

# హస్తవ్యస్తం!

## తెలంగాణలో మున్సిపల్ చైర్మన్ల ఎంపిక

- గందరగోళం నడుమ సభ్యులు చేతులెత్తి మమ!
- మెజారిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు 'హస్త'గతం
- ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌లో పాగా
- హంగ్ మున్సిపాలిటీల్లో చక్రం తిప్పిన కాంగ్రెస్
- ఎక్స్ అఫీషియో సభ్యులతో అధికార పార్టీ పైచేయి
- ఏడు కార్పొరేషన్లలో ఐదింటిని దక్కించుకున్న కాంగ్రెస్
- కొత్తగూడెం మున్సిపాలిటీలో సిపిఐకి మద్దతు ప్రకటన
- కరీంనగర్ మున్సిపల్ పీఠంపై జెండా పాతిన బిజెపి
- మొత్తం 105 మున్సిపాలిటీల్లో ముగిసిన ఎంపికలు
- కాంగ్రెస్ 84, బీఆర్ఎస్17, బిజెపి 1 కైవసం
- కోరం లేక 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా



**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణలో మున్సిపల్ ఛైర్మన్లు, వైఎస్ ఛైర్మన్ల ఎన్నికలో తీవ్ర గందరగోళం నడిచింది. పలుచోట్ల ఫిరాయింపులు చోటుచేసుకున్నాయి. అత్యధిక సీట్లు సాధించినా కొన్నిచోట్ల ఎక్స్ ఆఫీషియో సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ పలు మున్సిపాలిటీలను సొంతం చేసుకుంది. జనగామ, తొర్రూరు తదితర ప్రాంతాల్లో గందరగోళం వల్ల ఎన్నికను వాయిదా వేశారు. ఇకపోతే అధికార కాంగ్రెస్ పార్టీ అన్నిచోట్లా ఆధిక్యం ప్రదర్శించింది. హంగ్ ఏర్పడిన చోట్ల పైచేయి సాధించింది. సిఎం రేంవత్ ఆదేశాలతో కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. నిజామబాద్ కార్పొరేషన్ను కైవసం చేసుకుంది. మొత్తం ఏడు మున్సిపల్ కార్పొరేషన్లకు సోమవారం మేయర్, డిప్యూటీ మేయర్ల ఎన్నిక జరిగింది. మెజార్టీ ఛైర్మన్లు, వైస్ ఛర్మన్లు హస్తగతం అయ్యాయి. ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌లో పాగా వేసింది. హంగ్ మున్ని పాలిటీల్లో చక్రం తిప్పిన హస్తం ఫలితాన్ని సాధించింది. ఏడు కార్పొరేషన్లలో ఐదింటిని దక్కించుకున్న కాంగ్రెస్, కొత్తగూడెంలో సిపిఐకి మద్దతు ప్రకటించింది. కరీంనగర్ పీఠంపై జెండా పాతిన బిజెపి నిజామాబాద్‌లో ఖంగుతింది. కరీంనగర్, నిజామాబాద్, రామగుండం, మహబూబ్‌నగర్, నల్లగొండ, మంచిర్యాల,

మిగతా 2వ పేజీలో...

### తొర్రూరులో బాహాబాహీ

- పరస్పర నినాదాలతో స్వల్ప ఉద్రిక్తత
- బిఆర్ఎస్ ఆధిక్యాన్ని దెబ్బతీసిన ఎక్స్ అఫీషియో
- ఎర్రబెల్లిని అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు
- రంగంలోకి దిగి పరిస్థితిని అదుపు చేసిన ఎస్పీ

2లో

### జనగామలో హైడ్రామా

- కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల పోటాపోటీ నినాదాలు
- హంగ్ ఏర్పడడంతో దక్కించుకునేందుకు ఎత్తులు
- కౌన్సిలర్ ఫాతిమా కిడ్నాప్ అంటూ ప్రచారం
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే పల్లా

# ఈ అవమానాన్ని ఇక భరించలేను!

- కాంగ్రెస్‌లో కొనసాగడం కష్టంగానే ఉంది
- జగిత్యాలను బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు రాసిచ్చారు
- మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి ఆవేదన



**జగిత్యాల, నీలగిరివార్త :**

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కొనసాగడంపై ఆలోచిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్ ఏంటో గోచరించడం లేదని, అవమానాలు ఇంకెంతకాలం భరించాలని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ వర్గాల మధ్య విభేదాలు తలెత్తిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకున్నప్పటికీ.. ఛైర్మన్ పదవి ఎవరికి ఇస్తా-రన్న దానిపై ప్రతిష్టంభన ఏర్పడింది. ఈ క్రమంలోనే జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ వర్గీయులు క్యాంప్ రాజకీయాలు చేశారు. చివరికి సంజయ్ వర్గానికి చెందిన వ్యక్తి ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. దీంతో జీవన్‌రెడ్డి అసహనానికి గురైనట్లు

మిగతా 2వ పేజీలో...

# కాంగ్రెస్ తీరు దుర్మార్గం

## మండిపడ్డ కేంద్రమంత్రి బండి



**కరీంనగర్, నీలగిరివార్త :**

కరీంనగర్ పట్టణ మేయర్ ఎన్నికల్లో కాంగ్రెస్ అనుసరించిన తీరుపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల తీర్పును పక్కనబెట్టి కాంగ్రెస్ కుట్రలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక విషయంలో అధికారాన్ని దుర్వినియోగం చేసి బీజేపీకి మేయర్ పదవి రాకుండా అడ్డుకుందని మండిపడ్డారు. బీజేపీ బలపడుతున్నందుకే కాంగ్రెస్ భయపడుతోందని అన్నారు. ప్రజల్లో బీజేపీకి పెరుగుతున్న ఆదరణను కాంగ్రెస్ తట్టుకోలేకపోతోందని

మిగతా 2వ పేజీలో...



## ఓట్ల శాతం పెరిగింది

- ఫలితాలపై బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు విశ్లేషణ
- మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి ఓట్ల శాతం పెరిగిందని వెల్లడి

2లో

# అన్నిరంగాల్లో కృత్రిమ మేధ!

- సానుకూల దిశగా ఆలోచిస్తేనే మేలు
- దుర్వినియోగం చేస్తే దుష్పలితాలు తప్పవు
- కేంద్రమంత్రి జితిన్ వెల్లడి
- ఎఐ సదస్సుకు భారీగా భద్రతా ఏర్పాట్లు



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

అన్ని రంగాల్లో కృత్రిమ మేధ వినియోగం రోజు రోజుకూ పెరుగుతోంది. దీనివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ ఏఐను దుర్వినియోగం చేయడం వల్ల తీవ్ర పరిస్థితులు ఏర్పడుతాయని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సహాయ మంత్రి జితిన్ ప్రసాద హెచ్చరించారు. ఏఐ వాడకంలో అప్రమత్తత అవసరమని.. దీనిని తప్పుడు సమాచార వ్యాప్తి కోసం వాడితే దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థ దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. దిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ప్రారంభం కానున్న నేపథ్యంలో.. నిర్వహించిన ఓ కార్యక్రమంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ

మిగతా 2వ పేజీలో...

# బాబుగారూ బాగున్నారా!

- హలో ఫ్రెండ్ ! హౌ ఆర్‌యూ?
- చంద్రబాబును పలకరించిన గేట్స్

**అమరావతి, నీలగిరివార్త :**

గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆత్మీయ స్వాగతం పలికారు. సోమవారం ఏపీ పర్యటనకు వచ్చిన బిల్ గేట్స్.. అమరావతిలోని రాష్ట్ర సచివాలయానికి చేరుకున్నారు. సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిల్ గేట్స్‌ను ఆహ్వానించారు. చంద్రబాబును చూడగానే బిల్ గేట్స్ ఆత్మీయంగా పలకరించారు. 'హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?' అంటూ

మిగతా 2వ పేజీలో...



## సిఎం చంద్రబాబుతో మంత్రి తుమ్మల భేటీ

- ఐదూళ్లపై మంత్రి అభ్యర్థన

2లో



## నేటి నుంచి బయో ఏషియా సదస్సు

- రెండ్రోజుల పాటు హైటెక్స్ వేదికగా జరుగనున్న అంతర్జాతీయ సదస్సు
- ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి

2లో



## పట్టణాల్లో కాంగ్రెస్‌కు ప్రజల భారీ మద్దతు

- ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజల తీర్పు
- రాజకీయాలకు అతీతంగా మధిర అభివృద్ధి
- మధిరలో మీడియాతో డిప్యూటి సిఎం భట్టి

2లో

APTEL 2009/31957
నీలగిరి వార్త
neelagirivartha@gmail.com
మంగళవారం
17 ఫిబ్రవరి 2026

# రాజస్థాన్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

## ఏడుగురు వ్యక్తుల సజీవ దహనం



**జయపుర :** రాజస్థాన్‌లో భివాడీలోని ఓ రసాయన ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఏడుగురు సజీవ దహనమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవారుజామున భివాడీలోని ఓ రసాయన ఫ్యాక్టరీలో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. అనంతరం భారీ పేలుళ్లు సంభవించడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ముందుజాగ్రత్త చర్యగా, సమీపంలోని కర్మాగారాల్లో పని చేస్తున్నవారిని ఖాళీ చేయించామన్నారు. ఈ ప్రమాదంలో సజీవదహనమైన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసినట్లు అధికారులు పేర్కొన్నారు. మరికొందరు కార్మికులు మంటల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది.

# తొర్రూరులో ఇరు వర్గాల బాహాబాహీ

- పరస్పర నినాదాలతో స్వల్ప ఉద్రిక్తత
- బిఆర్ఎస్ ఆధిక్యాన్ని దెబ్బతీసిన ఎక్స్ అఫీషియో
- ఎర్రబెల్లిని అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు
- రగంలోకి దిగి పరిస్థితిని అదుపు చేసిన ఎస్పీ




**మహబూబాబాద్- నీలగిరివార్త :** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. అక్కడ బీఆర్ఎస్‌కు మెజారిటీ వచ్చినా ఎక్స్‌అఫిషియో మెంబర్ల ఓట్లతో బలాలు సమానం అయ్యాయి. దాంతో ఇక్కడ డ్రా తీసి ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ను ఎంపిక చేసే అవకాశం ఉంది. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు భారీ మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని పోటాపోటీగా నినాదాలు చేశారు. ఫలితంగా పరిస్థితి ఉద్రిక్తమై రెండు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కార్యాలయానికి చేరుకోగా.. ఎర్రబెల్లి పీఏపై కొంతమంది కాంగ్రెస్ కార్తకర్తలు దాడికి పాల్పడ్డారు. తొర్రూర్‌లో మొత్తం 16 వార్డులు ఉండగా.. బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 7 చోట్ల గెలుపొందాయి. ఇక్కడ ఎక్స్‌అఫీషియో ఓట్లు కీలకంగా మారాయి. ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలిద్దరూ కాంగ్రెస్ మద్దతు దారులు కావడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ బలాబలాలు సమానంగా మారాయి. దాంతో డ్రా ద్వారా ఛైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. ఇదిలావుంటే వరంగల్‌లో ఎక్స్‌అఫీషియో సభ్యురాలిగా కావ్య పేరు ఉందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. దీనిపై చట్టపరంగా ముందుకెళ్తామని ఆ పార్టీ చెబుతోంది. ఇదిలావుంటే బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తొర్రూరులో ఓటు హక్కు వినియోగించుకునేందకు రాగా..అధికారులు అడ్డుకున్నారు. రాజ్యసభ సభ్యులు తమకు ఓటు ఉన్న ప్రాంతంలోనే ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. ఆయనను ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఓటు వేసేందుకు అనుమతించ లేదు. దాంతో ఆయన ఈ అంశంపై కోర్టుకు వెళ్తానని చెప్పారు. దీంతో మున్సిపల్ చైర్మెన్ ఎన్నికల వేళ తొర్రూరులో హైటెన్షన్ నెలకొంది.. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఇరు పార్టీల శ్రేణుల వ్యతిరేక నినాదాలతో మున్సిపల్ ఆఫీసు ప్రాంగణం హోరెత్తుతోంది.భారీ జనసమీకరణకు ప్లాన్ చేసింది బీఆర్ఎస్. ఈ క్రమంలో మున్సిపల్ ఆఫీసు దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. ఇరు వర్గాలు మున్సిపల్ ఆఫీసు లోపలికి వెళ్లే ప్రయత్నం చేయడంతో పరిస్థితి అదుపు తప్పనట్లు తెలుస్తోంది.

# శబరిమల ప్రాంతాల్లో మహిళలకు ప్రవేశం

## విచారణకు 9మంది న్యాయమూర్తులతో ధర్మాసనం




**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలోకి అన్ని వయసుల మహిళలకు ప్రవేశం కల్పిస్తూ 2018లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తీర్పును సమీక్షించాలని కోరుతూ దాఖలైన 67 పిటిషన్లపై త్వ-రలో విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. పలు మతపరమైన ప్రదేశాలలో మహిళల ప్రవేశంపై నిషేధానికి సంబంధించి మార్చి 14లోపు లిఖితపూర్వక నివేదికలు సమర్పించాలని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు, ఆలయ నిర్వాహకులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై విచారణ చేపట్టేందుకు 9 మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడించింది. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టడానికి ఏప్రిల్ 7 నుంచి ఏప్రిల్ 22 వరకు రెండు వారాల సమయం కేటాయిస్తున్నట్లు అత్యున్నత న్యాయస్థానం ప్రకటించింది.

# నేడు కెసిఆర్ జన్మదిన వేడుకలు

## తెలంగాణ భవన్‌లో 72 కిలోల కేక్ కట్ చేస్తాం.. బిఆర్ఎస్ నేత సాయికిరణ్ వెల్లడి



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్రం అంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే రోజు కేసీఆర్ పుట్టిన రోజు అని బీఆర్ఎస్ నేత తలసాని సాయికిరణ్ యాదవ్ అన్నారు. ఆయన గాంధేయ మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని ధించిన నాయకుడని కొనియాడారు. తెలంగాణభవన్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెచ్చిన తెలంగాణను పదేండ్లలో దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి తీసుకెళ్ళిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ 72వ పుట్టినరోజు సందర్భంగా 72 కిలోల కేక్ కటింగ్ ఉంటుందని చెప్పారు.

# సన్నవడ్ల బకాయిలు విడుదల

**హైదరాబాద్, నీలగిరివార్త :** ధాన్యం రైతులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఖరీఫ్‌లో సన్న వడ్లు కొనుగోలుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలను క్లియర్ చేస్తూ రూ.514.36 కోట్ల నిధులను విడుదల చేసింది. క్వింటల్‌కు రూ.500 చొప్పున బోనస్ రూపంలో రైతుల ఖాతాల్లో నేరుగా జమ కానున్నాయి. దీని ద్వారా సుమారు 2.17 లక్షల మంది రైతులు నేరుగా లబ్ధి పొందనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మొత్తం 1,939.58 కోట్ల రూపాయల బోనస్‌ను చెల్లించింది. రాష్ట్రంలో సన్న బియ్యం సాగును ప్రోత్సహించడం, రైతులకు మెరుగైన గిట్టుబాటు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు. ల్గ÷తుల సంక్షేమమే ప్రాధాన్యంగా .. ధాన్యం కొనుగోళ్లు, బోనస్ చెల్లింపులు, ఎమ్ఎస్‌పీతో పాటు అదనపు ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. ఈ నిధుల విడుదలతో పెండింగ్ బకాయిలు దాదాపు పూర్తిగా క్లియర్ అయ్యే అవకాశం ఉంది.

# జెఇఇ మెయిన్ ఫలితాల విడుదల

## వందశాతంతో సత్తా చాటిన ముగ్గురు తెలుగు విద్యార్థులు

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తోన్న జేఈఈ (మెయిన్) పేపర్-1 ఫలితాలు వచ్చేశాయి. సోమవారం ఉదయం ఫైనల్ కీ విడుదల చేసిన ఎన్‌టీఏ అధికారులు.. తాజాగా ఫలితాలను విడుదల చేశారు. ఈ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. ఏపీ నుంచి ఇద్దరు, తెలంగాణ నుంచి ఒక విద్యార్థి 100 పర్సంటైల్ స్కోరుతో అదరగొట్టారు. అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్‌తో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి స్కోర్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.దేశంలో ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు జనవరి 21, 22, 23, 24, 28 తేదీల్లో జేఈఈ మెయిన్ పేపర్ -1 పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. జనవరి 29న నిర్వహించిన జేఈఈ మెయిన్ పేపర్-2 ఫలితాలను తర్వాత ప్రకటించనున్నారు. జేఈఈ మెయిన్ పరీక్షలకు దేశ వ్యాప్తంగా 13,55,293మంది రిజిస్టర్ చేసుకోగా.. 13,04,653 మంది (96.26?) హాజరయ్యారు. ఈ ఫలితాల్లో మొత్తంగా 12మంది విద్యార్థులు 100 పర్సంటైల్ స్కో-రుతో అదరగొట్టారు. వీరిలో ఏపీ నుంచి నరేంద్రబాబు గారి మహిత్, పసల మోహిత్, తెలంగాణ నుంచి వివాన్ శరద్ మహేశ్వరి ఉన్నారు. మరోవైపు, జేఈఈ మెయిన్ మలి విడత పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది.

# కాంగ్రెస్ తీరు దుర్మార్గం

మొదటిపేజీ తరువాయి..

పేర్కొన్నారు. తాను ప్రధాని నరేంద్ర మోదీకి మాటిచ్చానని, కరీంనగర్‌లో బీజేపీని గెలిపించి తన హామీని నిలబెట్టుకున్నానని తెలిపారు. కరీంనగర్ ప్రజలు ఎప్పటికీ బీజేపీతోనే ఉంటారని, భవిష్యత్తులో కూడా పార్టీ విజయాలను కొనసాగిస్తుందని బండి సంజయ్ పేర్కొన్నారు. బలం లేని చోట కూడా కాంగ్రెస్ కుట్రలకు తెరలేపిందన్నారు. ప్రలోభాలతో కార్పోరేటర్లను వశపరచుకునే ప్రయత్నం చేసిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నీతిమాలిన పనులను ఆయన తప్పుపట్టారు.

# పట్టణాల్లో కాంగ్రెస్‌కు మద్దతు

## డిప్యూటి సిఎం భట్టి

**ఖమ్మం, నీలగిరివార్త :** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘనవిజయంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ స్థాయిలో ప్రజలు పట్టం కట్టడం చారిత్రాత్మకమని అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే ప్రజలు ఈ తీర్పు ఇచ్చారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని సుమారు 90 నుంచి 95 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు.

# నేటినుంచి బయో ఏషియా సదస్సు

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 23వ బయో ఏషియా 2026 అంతర్జాతీయ సదస్సు మంగళవారం నుండి ప్రారంభం కానుంది. హైటెక్స్ వేదికగా రెండు రోజులు జరగనున్న ఈ సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.ఈ ఏడాది సదస్సును 'టెక్‌బయో అన్‌లీష్డ్ ఏఐ, ఆటోమేషన్, జీవశాస్త్ర రంగంలో వస్తున్న విప్లవాత్మక పరిణామాలు' అనే ప్రధాన ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు.

# జనగామ మున్సిపల్ ఎన్నికలో హైడ్రామా

- కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల పోటాపోటీ నినాదాలు
- హంగ్ ఏర్పడడంతో దక్కించుకునేందుకు ఎత్తులు
- కౌన్సిలర్ ఫాతిమా కిడ్నాప్ అంటూ ప్రచారం
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే పల్లా



**జనగామ, నీలగిరివార్త :** జనగామ మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక నాటకీయ పరిణామాల మధ్య వాయిదా పడింది. మున్సిపల్ కార్యాలయం వద్ద చోటుచేసుకున్న ఆందోళనలు, కౌన్సిల్ హాల్‌లో సభ్యుల మధ్య నెలకొన్న గందరగోళం వల్ల సభ నియంత్రణలో లేదని, అందుకే ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ఆర్డీఓ ప్రకటించారు. జనగామ మున్సిపాలిటీలోని 30 వార్డులకు గానూ ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో 'హంగ్' ఏర్పడింది. బీఆర్ఎస్ అత్యధిక సీట్లతో అతి పెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, అధికారం దక్కించుకోవడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ లేదు. కాంగ్రెస్ కూడా పీఠం దక్కించుకోవడానికి ప్రయత్నిస్తుండటంతో, స్వతంత్ర అభ్యర్థులు ఇప్పుడు కింగ్ మేకర్లుగా మారారు. ఈ నేపథ్యంలోనే కౌన్సిలర్ల మద్దతు కూడగట్టే క్రమంలో తీవ్రస్థాయిలో రాజకీయ ఎత్తుగడలు మొదలయ్యాయి. ఎన్నికకు ముందు జనగామలో కిడ్నాప్ కథనాలు కలకలం రేపాయి. తమ కౌన్సిలర్లను ప్రత్యర్థి పార్టీలు కిడ్నాప్ చేశాయని ఒక వర్గం ఆరోపించగా, పోలీసుల ఒత్తిడితో అక్రమంగా కేసులు పెడుతున్నారని మరో వర్గం నిరసన వ్యక్తం చేసింది. మున్సిపల్ కార్యాలయం వెలుపల వివిధ పార్టీల కార్యకర్తలు భారీగా గుమిగూడి నినాదాలు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు లాఠీచార్జ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడటంతో ఆ ప్రాంతమంతా రణరంగాన్ని తలపించింది.ఎన్నిక వాయిదా పడటంపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. తాము విజయం సాధిస్తామనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి తెచ్చి ఎన్నికను పోస్ట్‌పోన్ చేయించిందని మండిపడ్డారు. అధికారుల తీరు ప్రజాస్వామ్య విరుద్ధమని, కలెక్టర్ , పోలీస్ విభాగం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నాయని వారు ఆరోపించారు. ఎప్పుడు ఎన్నిక నిర్వహించినా గెలిచేది తామేనని ధీమా వ్యక్తం చేశారు.

# హస్తవ్యస్తం

మొదటిపేజీ తరువాయి..

కొత్తగూడెం కార్పొరేషన్లకు మేయర్, డిప్యూటీ మే-యర్లను ఎన్నుకున్నారు. ఆయా కార్పొరేషన్లలో ఎన్నికైన వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంది. మేయర్: కొలగాని శ్రీనివాస్ (బీజేపీ),డిప్యూటీ మేయర్: వై.సునీల్ రావు (బీజేపీ) ఎన్నియ్యారు. నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్: ఉమారాణి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: సల్మాతాహిన్ (ఏఐఎంఐఎం) ఎన్నికయ్యారు. ఇక్కడ ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌పై పాగా వేశారు. నిజానికి బిజెపి మెజార్టీ సీట్లు సంపాదించిన లాభం లేకుండా పోయింది. రామగుండం కార్పొరేషన్‌లో మేయర్: మహంకాళి స్వామి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: పాతిపల్లి ఎల్లయ్య (కాంగ్రెస్)లు ఎన్నియ్యారు. నల్గొండ కార్పొరేషన్ మేయర్: ముర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: మహమ్మద్ అష్రఫ్ అలీ అమర్ (ఏఐఎంఐఎం)లు ఎన్నికయ్యారు. మంచిర్యాల కార్పొరేషన్ మేయర్: ధ-రణి మధుకర్ (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: సల్ల రమ్య మహేశ్ (కాంగ్రెస్) ఎన్నికయ్యారు. కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్: మూడ్ గణేశ్ (సీపీఐ)డిప్యూటీ మేయర్: సిరిపురపు లలిత కుమారి (కాంగ్రెస్) ఎన్నికలయ్యారు. మేయర్, డిప్యూటీ మేయర్ పదవులుపై సీపీఐ, కాంగ్రెస్ ఒప్పందం చేసుకున్నాయి. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ మేయర్గా గుమల్ మమత (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: ఎం సురేందర్ రెడ్డి (కాంగ్రెస్) ఎన్నికయ్యారు. ఇకపోతే రాష్ట్రవ్యాప్తంగా 11 మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్‌ఎన్నికలు వాయిదా పడ్డాయి. పలుచోట్ల బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవానికి గైర్హాజరయ్యారు. దీంతో కోరం లేక పాలకమండలి ఎన్నికను వాయిదావేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

# కేంద్ర నిధులపై దృష్టి పెట్టండి

## అధికారులకు సిఎస్ ఆదేశాలు



**హైదరాబాద్, నీలగిరివార్త :** కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను రాబట్టుకునేందుకు తగిన కార్యాచరణను రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉన్నతాధికారులను ఆదేశించారు. సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో వివిధ విభాగాల కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా మార్చి 2, 3 తేదీల నుండి జూన్2వ తేదీ వరకు వివిధ అభివృద్ధి పనులపై వివిధ డిపార్టుమెంట్ల వారీగా 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సిఎస్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, హెల్త్, ఎడ్యుకేషన్ విభాగాలలో ఈ ప్రణాకను సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# చిరంజీవి భుజానికి సర్జరీ

## కోలకుంటున్నానంటూ పోస్ట్



**హైదరాబాద్, నీలగిరివార్త :** అగ్ర కథానాయకుడు చిరంజీవి భుజానికి సర్జరీ జరిగింది. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా చిరు పోస్ట్ పెట్టారు. తాను త్వరగా కోలుకోవాలని ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.చేతికి పట్టీ ఉండటం గమనించి పలువురు శ్రే-యోభిలాషులు నా ఆరోగ్యం గురించి ఆరా తీశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల శాతం పెరిగింది

## టీబీజేపీ చీఫ్ రామచంద్రరావు వెల్లడి

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు తెలిపారు. ఈ ఎన్నికల్లో పార్టీ ఓట్ల శాతం గణనీయంగా పెరిగిందని తెలిపారు. గతంతో పోలిస్తే ఎక్కువ స్థానాల్లో బీజేపీ విజయం సాధించడం పార్టీ బలోపేతానికి సంకేతమని పేర్కొన్నారు. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకు ఇతర పార్టీలు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ, ప్రజలు బీజేపీకి మద్దతుగా నిలిచారని రామచందర్ రావు అన్నారు.

# రష్యా చేతిలో బంగారం!

మొదటిపేజీ తరువాయి..

వాణిజ్యాన్ని పునఃప్రారంభించినప్పుడే, ఇది జరుగుతుందని పేర్కొంటున్నారు. అంతర్జాతీయ విపణికి అనుగుణంగా దేశంలో గతేడాది బంగారం, వెండి ధరలు శరవేగంగా దూసుకెళ్లాయి. ఏడాది వ్యవధిలోనే బంగారం ధర 70 శాతానికి పైగా పెరిగి, గత నెలలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1.80 లక్షలకు మించి గరిష్ఠస్థాయిని తాకినా, ప్రస్తుతం రూ.1.59 లక్షల వద్ద ఉంది. అంతర్జాతీయంగానూ ఔన్సు బంగారం ధర 5600 డాలర్లపైకి వెళ్లినా, మళ్లీ ఇప్పుడు 5000 డాలర్ల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించాక, అంతర్జాతీయ అనిశ్చితులు పెరగడంతో, సురక్షితమని భావిస్తూ బంగారంపైకి పెట్టుబడులు వెల్లువెత్తుతుండటమే ధరల వృద్ధికి కారణం. ఆ రెండు దేశాల మధ్య శాంతి చేకూర్చాలని, వచ్చే జూన్ కల్లా యుద్ధాన్ని నిలిపివేయాలనే లక్ష్యంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉన్నారు. ఇప్పటికే రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ఆయన సంప్రదింపులు జరిపారు. రష్యా చమురు కొనకుండా, భారత్ సహా పలు దేశాలపై భారీ సుంకాలు విధించడంతో, రష్యా కూడా దారికి వస్తున్న సూచనలున్నాయి. అమెరికాతో వాణిజ్య సంబంధాలు పునరుద్ధరించుకునేందుకు, అమెరికా డాలర్లలో వాణిజ్యం నిర్వహించేందుకు రష్యా సన్నాహాలు చేస్తున్నట్లు వార్తా ఏజెన్సీ బ్లూమ్‌బర్గ్ తెలిపింది. డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీలు తేవాలన్న బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా) దేశాల సన్నాహాలకు ఇది పెద్ద ఎదురుదెబ్బే. రష్యా కనుక అంతర్జాతీయ వాణిజ్య సెటిల్‌మెంట్లను డాలర్లలో నిర్వహిస్తే, అమెరికా కరెన్సీకి ఊపొస్తుంది. పసిడిపై పెట్టుబడులు మళ్లీ డాలర్‌కు చేరతాయి. అప్పుడు కేంద్రబ్యాంకులూ బంగారం కొనడం ఆపేస్తాయి. అంతర్జాతీయ పసిడి నిల్వల్లో 20? బ్రిక్స్ దేశాల వద్దే ఉన్నాయని అంచనా. బ్రిక్స్ దేశాలతో అనుబంధం ఉన్న దేశాల నుంచే, అంతర్జాతీయ పసిడి ఉత్పత్తిలో 50? వాటా ఉంది. ఇప్పుడీ దేశాలన్నీ బంగారాన్ని ఉత్పత్తి చేస్తున్నా, అతి తక్కువగా మాత్రమే విక్రయిస్తున్నాయి. ధరలు పెరిగేందుకు ఇదీ కారణమైంది. ఇప్పుడు మళ్లీ డాలర్‌కు మద్దతు పెరిగితే, అమెరికా బాండ్లకు గిరాకీ వస్తుంది. అందువల్ల బంగారంపై పెట్టుబడులు ఉపసంహరించడం ప్రారంభిస్తే ఔన్సు ధర 2027 ఆఖరుకు 3,000 డాలర్లకు దిగిరావచ్చని సెబీ నమోదిత మార్కెట్ నిపుణులు అనుజ్ గుప్తా, అమిత్ గోయల్ వంటివారు పేర్కొంటున్నారు. ఇదే జరిగితే దేశీయంగా 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.90,000-1,00,000 వద్ద స్థిరపడొచ్చని అంచనా వేస్తున్నారు.

# అవమానాన్ని భరించలేను!

మొదటిపేజీ తరువాయి..

సమాచారం. ఈ ఎన్నిక ముగింపు కాదు. సోమవారం జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ ఉన్నంతకాలం నాకు వేధింపులు తప్పవు. పవర్ ఆఫ్ అటార్నీ ఎమ్మెల్యే సంజయ్‌కు రాసిచ్చారా అంటూ ఆవేదన చెందారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు జగిత్యాల కాంగ్రెస్ పట్టా రాసిచ్చారు. ఎమ్మెల్యే పార్టీ మారలేదని స్పీకర్ అంటున్నారు. ఆయన మాత్రం కాంగ్రెస్ పార్టీతో సంసారం చేస్తున్నారు. కార్యకర్తల మనోభావాలను పార్టీ అధినాయకత్వం గౌరవించాలి. జగిత్యాలలోనే ఇలా ఉంటే.. పార్టీ మారిన మరో 9 ప్రాంతాల్లో ఎలా ఉందో..అని జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# అన్నిరంగాల్లో కృత్రిమ మేధ!

మొదటిపేజీ తరువాయి..

ఈ వ్యాఖ్యలు చేశారు. ఏఐ ద్వారా విద్య, వైద్య, వ్యవసాయం, పరిపాలన వంటి అన్ని రంగాల్లో పనులు సులభమవుతు న్నాయని కేంద్రమంత్రి పేర్కొన్నారు. కాబట్టి దేశప్రజలందరూ కృత్రిమ మేధపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ వంటి అధిక జనాభా గల దేశాల్లోని ప్రజలకు డిజిటల్ అక్షరాస్యత లేకపోతే సైబర్ నేరాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి కృత్రిమ మేధ వినియోగంపై పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. పాఠ్యాంశాల్లో ఈ సమాచారాన్ని పొందుపరచాలన్నారు. ఇదిలావుంటే దేశ రాజధాని ఢిల్లీ వేదికగా 'ఇండియా- ఏఐ ఇంపాక్ట్ సమిట్' ప్రారంభమైంది.20వ తేదీ వరకు కొనసాగనుంది. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు బ్రెజిల్, ఫ్రాన్స్, స్పెయిన్, స్విట్జర్లాండ్, యూఏఈ తదితర దేశాల నేతలు హాజరుకానున్నారు. 45కుపైగా దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు.

# సిఎం చంద్రబాబుతో తుమ్మల భేటీ

**అమరావతి, నీలగిరివార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం అమరావతిలో సమావేశం అయ్యారు. ఈభేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా పునర్విభజనలో ఆంధ్రాలో కలిసిన 5 గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపడానికి సహకరించాలని మంత్రి తుమ్మల కోరారు. తిరుమలలో తెలంగాణకి 5 ఎకరాల స్థలం కేటాయించాలని సీఎం చంద్రబాబుని తుమ్మల కోరారు. ఖమ్మంలో టీటీడీ దేవ-స్థానం నిర్మాణానికి సహకరించాలని సీఎం చంద్రబాబును మంత్రి తుమ్మల కోరారు. ఖమ్మం జిల్లా పెద్దవాగు మ-రమ్మత్తుల కోసం అయ్యే ఖర్చులో 85శాతం నిధులను విడుదల చేయాలని అభ్యర్థించారు. అదేవిధంగా సత్తుపల్లి, కొవ్వూరు రైల్వేలైన్, పెనుబల్లి, అమరావతి రైల్వేలైన్ నిర్మాణానికి కృషి చేయాలని విన్నవించారు.

# బాబుగారూ బాగున్నారా!

మొదటిపేజీ తరువాయి..

సీఎం చంద్రబాబును అడిగారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి తన మంత్రివర్గ సహచరులను, సీఎస్ విజయానంద్‌ను బిల్ గేట్స్‌కు పరిచయం చేశారు. ఆపై రియల్ టైమ్ గవర్నెన్స్ సేవలను బిల్ గేట్స్ పరిశీలించారు. ఆపై బిల్ గేట్స్ సహా గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి, మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు సమావేశమయ్యారు. రాష్ట్రంలో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులను మరింత విస్తరించే అంశంపై సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలు, ప్రజారోగ్యం, వ్యవసాయం, విద్య తదితర రంగాల్లో చేపట్టిన సంస్కరణలపై చంద్రబాబు ప్రజెంటేషన్ ఇచ్చారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

మంగళవారం
17.02.2026


## ముల్కనూర్ లో స్కూల్ బస్సులు ఢీకొన్న లారీ బస్సులో 50 పైగా విద్యార్థులు

**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 16**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో సోమవారం ఉదయం స్కూల్ బస్సును లారీ ఢీకొన్న ఘటన స్థానికంగా కలకలం రేపింది వివరాలకు వెళ్తే కొత్తకొండ దారి నుండి సుమారు 50 నుండి 60 మంది విద్యార్థులతో శ్రీ చైతన్య స్కూల్ ఇంద్ర నగర్ వెళ్తుండగా ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద హుస్నాబాద్ హనుమకొండ ప్రధాన రహదారి నుండి వస్తున్న లారీ స్కూల్ బస్సును ఒకేసారిఢీకొట్టడంతో భారీ శబ్దం వినిపించడంతో బస్సులోని విద్యార్థులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు ఈ ప్రమాద ఘటనలో ముగ్గురు విద్యార్థులు స్వల్పంగా గాయపడగా ఒక విద్యార్థి రోడ్డుపై కిందపడడంతో తలకు గాయం కాగా మరియు బస్సు క్లీనర్ కు స్వల్ప గాయం కావడంతో ప్రమాద ఘటనలో ఉన్న వాహనదారులు తక్షణమే స్పందించి గాయపడిన విద్యార్థులను సమీపంలో ఉన్న ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు లారీ ఢీ కొట్టిన స్కూల్ బస్సు ముందు భాగం దెబ్బ తిన్న మరియు బస్సులో అధిక సంఖ్యలో విద్యార్థులు ఉండడం విద్యార్థులకు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా పెద్ద పెను ప్రమాదం తప్పడంతో అదృష్టవశాత్తు పిల్లలు ప్రాణాపాయం నుండి బయటపడటం వలన వారి యొక్క తల్లిదండ్రులు గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.





## పట్టు వస్త్రాలతో ఓడి బియ్యాలతో శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వనాథ అలయం

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వనాథ దేవాలయంలో శివరాత్రి పురస్కరించుకొని స్వామివారికి అన్నపూజా నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా నేరేడ్మెట్ లో ఉన్న మూడు గుళ్ళు మరియు శ్రీ రామ్ మందిర దేవాలయం మరియు వీరాంజనేయ స్వామి దేవాలయం వాళ్ళు స్వామి వారికి పట్టువస్త్రాలు ఓడి బియ్యాలు సమర్పించారు ఈ సందర్భంగా అందరిని దేవాలయ కమిటీ సభ్యులు శాలువులతో సత్కరించీన దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, శివరాత్రి పర్వదినం సందర్భంగా గత 101 సంవత్సరాలుగా స్వామివారికి అన్నపూజ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.



## ఘనంగా డాక్టర్ సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు

**తాండూరు,పిబ్రవరి 16 నీలగిరి వార్త :**

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.సోమవారం మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో మున్సిపల్ ఇన్చార్జి పంజుగుల శ్రీశైల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి గకేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.


డాక్టర్ సంపత్ కుమార్ కు కేక్ తినిపిస్తున్న దృశ్యం

## ప్రేమ్ నగర్ బి బ్లాక్ హనుమాన్ ఆలయంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మహా శివరాత్రి సందర్భంగా హఫీజ్ పేట్ ప్రేమ్ నగర్ బి బ్లాక్ హనుమాన్ ఆలయంలో ప్రాంగణంలోగల శివాలయంలో ఆదివారం రోజు రాత్రి స్వామివారి కళ్యాణం ను ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉపవాస దీక్షల అనంతరం సోమవారం రోజున మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో ప్రజల కి అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్త మహాశయులు, బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని ఆధ్యాత్మిక శోభను తీసుకువచ్చారు.



## వేములవాడ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్





- మున్సిపల్ చైర్మన్‌గా పుల్కం రాజు, వైస్ చైర్మన్‌గా నరాల శేఖర్ ఎన్నిక
- చివరి వరకు చైర్మన్ ఎవరన్న దానిపై సస్పెన్స్ కొనసాగించిన ప్రభుత్వ విప్- ఇండిపెండెంట్ ల తోపాటు బీఆర్ఎస్ కౌన్సిలర్ మద్దతుతో మున్సిపల్ ను కైవసం చేసుకున్న కాంగ్రెస్
- కౌన్సిలర్లతో ఉండి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను పర్యవేక్షించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మున్సిపల్ ఎన్నిక అనంతరం భీమేశ్వర స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నూతన పాలకవర్గ సభ్యులు..

**ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ**

వేములవాడ మున్సిపల్ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు..వేములవాడ పట్టణంలో గతంలో 1 ఉన్న కౌన్సిలర్లను నేడు మున్సిపల్ పీఠం కైవశం చేసుకున్నాము..మొన్నటి ఎన్నికలో గత ప్రభుత్వం చేయని పనులు మేము రెండు సంవత్సరాలలో పూర్తి చేసిన పనుల గురించి చెప్తూ ఓటు అడిగాం వేములవాడ పట్టణ ప్రజలు మేము చేస్తున్న అభివృద్ధి పనులను చూసి మాకు పట్టం కట్టారు.. మమ్మల్ని ఆశీర్వదించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు మేము గత రెండు సంవత్సరాలలో చేస్తున్న పనులకు ఇది పాస్ మార్కులు ఇచ్చినట్లు అయ్యింది మాపైన బాధ్యత ఇంకా పెరిగింది ప్రజలు మా పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయయం..ఎన్నికల సమయంలో మా అభ్యర్థులు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అబివృద్ధి చేస్తాశీ రాష్ట్రంలో





ముఖ్యమంత్రి రేవంత రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి దిశగా ముందుకు పోతుంది గతంలో ఏకైక కౌన్సిలర్ నుండి నేడు మున్సిపల్ పీఠం కైవశం చేసుకున్నాము.

**వేములవాడ పట్టణ ప్రజలు విజ్ఞులు, పట్టణ అభివృద్ధి కోరుకున్నారు...**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రులు సహకారంతో ముందుకు వెళు _న్నాం..వేములవాడ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం సంతోషం. వేములవాడ ప్రజల కోసం, ప్రాంతం కోసం ఇచ్చిన హామీలు తప్పకుండా హమలు చేస్తాం ప్రజలకు అండగా నిలబడతాం అని తెలిపారు.

## ఊహ కందని రీతిలో పొందిన మున్సిపల్ చైర్మన్ పీఠం

### - కామారెడ్డి ఛైర్‌పర్సన్‌గా ఇప్ప ఉమారాణి

### - ఛైర్ పర్సన్ పీఠం హస్తగతం,

### - వైస్ ఛైర్మన్ పీఠం బిఆర్ఎస్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నిక ప్రక్రియ పూర్తయింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటై స్వతంత్ర అభ్యర్థి ఇప్ప ఉమారాణిని ఎన్నుకున్నాయి.కామారెడ్డి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నిక ప్రక్రియ పూర్తయింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటై స్వతంత్ర అభ్యర్థి ఇప్ప ఉమారాణిని ఎన్నుకున్నాయి.కామారెడ్డి మున్సిపల్ కార్యాలయానికి ఉదయం 10:30 గంటలకు కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రత్యేక బస్సులో చేరుకున్నారు. 11:20 గంటలకు బీఆర్ఎస్ కౌన్సిలర్లు, 12:00 గంటలకు ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డితో పాటు బీజేపీ కౌన్సిలర్లు కార్లలో వచ్చారు. జిల్లా ఎన్నికల పరిశీలకుడు ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ మధు మోహన్ ఎన్నికైన కౌన్సిలర్లతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఛైర్ పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నిక నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నుంచి 49వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన మహమ్మద్ ఇసాక్ షేరు మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా స్వతంత్ర అభ్యర్థి ఇప్ప ఉమారాణి పేరును ప్రతిపాదించారు. 29వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ అంజాద్ బలపరిచారు. బీజేపీ నుంచి 44వ వార్డు కౌన్సిలర్ ప్రీతి జైన్ ఛైర్‌పర్సన్ అభ్యర్థిగా గాండ్ల సుజిత పేరును ప్రతిపాదించగా 11వ వార్డు కౌన్సిలర్ కాసర్ల రాణి బలపరిచారు. స్వతంత్ర అభ్యర్థికి కాంగ్రెస్ నుంచి 19 మంది కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నుంచి 11 మంది, స్వతంత్ర అభ్యర్థులు ముగ్గురు చేయి లేపి ఓటు వేశారు. బీజేపీ అభ్యర్థికి ఎమ్మెల్యే సహా బీజేపీకి చెందిన 17 మంది కౌన్సిలర్లు మద్దతు ప్రకటించారు. దాంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల మద్దతుతో ఇప్ప ఉమారాణి ఛైర్ పర్సన్‌గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.

**బీఆర్ఎస్‌కు వైస్ ఛైర్‌పర్సన్**

మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ పార్టీకి చెందిన 12 వ వార్డు కౌన్సిలర్ కాసర్ల గోదావరిని 45వ వార్డు కౌన్సిలర్ పిట్ల వేణుగోపాల్ ప్రతిపాదించగా 18 వ వార్డు కౌన్సిలర్ బలపరిచారు. బీజేపీ నుంచి 39వ వార్డు కౌన్సిలర్ మోటూరి శ్రీకాంత్‌ను ఆ పార్టీ అభ్యర్థులు ప్రతిపాదించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, స్వతంత్ర కౌన్సిలర్ల మద్దతుతో కాసర్ల గోదావరి ఛైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. అనంతరం ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్ లతో ప్రమాణస్వీకారం చేయించారు.

## ఎముకల సమస్యలు నిర్లక్ష్యం చేయకండి

### సమయానికి వైద్యుడిని సంప్రదించడం ఆరోగ్యానికి మేలు

### - డాక్టర్ ఉపేందర్ సాతెల్లి

**నీలాగిరి వార్త నారాయణఖేడ్ ఫిబ్రవరి 16:**

ఎముకల సమస్యలను నిర్లక్ష్యం చేయ కుండా, సమయానికి వైద్యుడిని సంప్రదిం చడం ద్వారా తీవ్రమైన ఇబ్బందులను నివారించవచ్చని ఎముకల, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ ఉపేందర్ సాతెల్లి తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లా డుతూ.. నారాయణఖేడ్ పట్టణంలోని గాత్రి ఆసుపత్రిలో ఎముకలు, కీళ్ల సంబంధిత సమస్యలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

**ఎముకల సమస్యలకు సమగ్ర వైద్యం**

చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ఎముకల విరుగుడు, కీళ్ల నొప్పులు, మోకాళ్ల సమస్యలు, భుజంనడుము నొప్పులు వంటి అనేక రకాల సమస్యలకు సమగ్ర వైద్యం అందిస్తున్నామని చెప్పారు. ప్రమాదాల వల్ల విరిగిన ఎముకలకు ఆధునిక పద్ధతుల్లో శస్త్రచికిత్సలు నిర్వహిస్తూ, రోగులు త్వరగా కోలుకునేలా ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు.

**ఆధునిక సర్జరీలు నిపుణుల చేతుల్లో భద్రత**

అత్యాధునిక సాంకేతిక పరికరాల సహాయంతో సర్జరీలు నిర్వహించడం వల్ల తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావం, వేగంగా కోలుకునే అవకాశం లభిస్తోందన్నారు. కీళ్ల మార్పిడి, ఫ్రాక్చర్ ఫిక్సేషన్ వంటి శస్త్రచి కిత్సలను నిపుణుల పర్యవేక్షణలో విజయ వంతంగా నిర్వహిస్తున్నామని వివరిం చారు.

**చిన్నారులకు ప్రత్యేక శ్రద్ధ**

పిల్లల్లో ఎముకల ఎదుగుదల సమస్యలు, పుట్టుకతో వచ్చే లోపాలు, క్రీడలలో గాయాలు వంటి అంశాలకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులకు సరైన మార్గదర్శకత్వం ఇచ్చి, పిల్లల ఆరోగ్యంపై అవగాహన కల్పించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు.

**రోగుల విశ్వాసమే లక్ష్యం**

రోగుల ఆరోగ్యం మా బాధ్యత అనే నినాదంతో గాత్రి ఆసుపత్రి వైద్యసిబ్బంది సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. నాణ్యమైన చికిత్స, సరసమైన ఖర్చు, నిపుణుల పర్యవేక్షణతో నారాయణఖేడ్ ప్రజలకు దగ్గరలోనే మెరుగైన ఎముకల



వైద్యం అందుబాటులో ఉండటం సంతోషకరమని, ఎముకల సమస్యలు తేలికగా తీసుకోకండి ముందస్తు జాగ్రత్తే ఆరోగ్య రక్షణ అని డాక్టర్ ఉపేందర్ సాతెల్లి అన్నారు.

# మున్సిపల్ చైర్పర్సన్ గా ప్రమాణస్వీకారం చేసిన అనన్య





- వైస్ చైర్ పర్సన్ గా అర్ధ సుధాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

- సమావేశానికి హాజరైన శాసనసభ్యులు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికై, ప్రమాణ స్వీకారం చేసి, పదవీ బాధ్యతలు స్వీకరించిన 17 వ వార్డు కౌన్సిలర్, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గారి కుమార్తె గడ్డం అనన్య.ముందుగా నూతనంగా ఎన్నికైన 34 మంది వార్డు కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించిన ఇంచార్జి ఎన్నికల అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్ సుదీర్.మున్సిపల్ చైర్మన్ స్థానానికి 17 వ వార్డు కౌన్సిలర్ గడ్డం అనన్య గారి ఏకైక నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించిన అధికారులు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా గడ్డం అనన్య తో ప్రమాణ స్వీకారం చేయించిన ఎన్నికల అధికారి సుదీర్. ముందుగా తన మాతృమూర్తి స్వర్గీయ గడ్డం శైలజ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నూతన చైర్ పర్సన్ గడ్డం అనన్య. అనంతరం వైస్ చైర్మన్ గా 10 వ వార్డు కౌన్సిలర్ అర్ధ సుధాకర్ రెడ్డి గారిని ఎన్నుకున్న కౌన్సిలర్లు.ఎక్స్ అఫీషియో మెంబర్ హోదాలో సమావేశానికి హాజరైన వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ . నూతన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య కు, వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డికి వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కుటుంబ సభ్యులు, సన్నిహితులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, బంధువులు.

# ఎన్నిక ఏకగ్రీవంగా తాండూరు మున్సిపల్ చైర్మన్ నీరజ బాల్ రెడ్డి

- అందరు సమన్వయంతో పనిచేయాలి

- -ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, ఫిబ్రవరి 16 నీలగిరి వార్త:**

తాండూర్ మున్సిపల్ చైర్పర్సన్ గా పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి ,వైస్ చైర్మన్ గా అబ్దుల్ రజాక్ లు ఏక గ్రీవం అయ్యారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచన మేరకు మున్సిపల్ చైర్మన్ గా పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్ ఏకగ్రీవం అవ్వడంతో చైర్మన్, వైస్ చైర్మన్ కాంగ్రెస్ కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లకు అభినందనలు తెలిపుతూ తాండూర్ మున్సిపల్ అభివృద్ధికీ అందరూ సమన్వయంతో పని చేసి పట్టణ అభివృద్ధి సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యేగా నా సహాకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్ లు



తాండూరు మున్సిపల్ చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేస్తున్న నీరజ బాల్ రెడ్డి

# పి ఎ సి చైర్మన్ అరికేపూడి గాంధీ చే శివలింగాష్టకం ఆడియో విడుదల

- స్వర్ణమహతి సంగీతాలయా ఆద్వర్యంలో నిర్వహణ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

భక్తి, భావం, బాలప్రతిభల సమ్మేళనంగా స్వరమహతి సంగీతాలయ సంస్థ వారి లిటిల్ చాంప్స్ గ్రూప్ రూపొందించిన తొలి ఆధ్యాత్మిక సంగీత ప్రాజెక్ట్ “శివ లింగాష్టకం” ఆడియోను పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ చేతుల మీదుగా వారి నివాసంలో ఆవిష్కరించడం జరిగినది.

ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ అతి పిన్న వయసులో బాలలు అద్భుత భక్తి పరవశంతో కూడిన ఆల్బమ్ ను రూపొందించడం చాలా గొప్ప విషయం అని , వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని పిల్లలను ఆశీర్వదించడం జరిగినది. నిర్వాహకులు మాట్లాడుతూ పిఎ సి చైర్మన్ గాంధీ ఆశీర్వచనాలు, ప్రోత్సాహక మాటలు మా చిన్నారులకు ఎంతో ప్రేరణనిచ్చాయి. కార్యక్రమంలో కళాకారులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. ఈ పవిత్ర భక్తి గీతాన్ని మా లిటిల్ చాంప్స్ వివిక్త, మైరా, రియాన్ష్, లూషా, కాత్యాయనీ, దివిషా, పునర్వి ఎంతో భక్తి, శ్రద్ధలతో ఆలపించారు. వారి కృషి, క్రమ శిక్షణ, అంకితభావం ఈ ప్రాజెక్ట్ విజయానికి కారణమయ్యాయి. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులతో పాటు శ్రీ నటరాజ్ గుప్తా మరియు స్వరమహతి కళాపరిషత్ సభ్యులు



పాల్గొన్నారు.ఈ గీతం ప్రముఖ డిజిటల్ సంగీత వేదికలైన స్పటిఫై, జియో శవాన్, ఆపిల్ మ్యూజిక్ , అమెజాన్ మ్యూజిక్ లలో వినడానికి అందుబాటులో ఉంది.

మా సంస్థకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న తల్లిదండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. మా చిన్నారుల భవిష్యత్ సంగీత ప్రయాణానికి మీ అందరి ఆశీస్సులు, ప్రోత్సాహం కోరుకుంటున్నాము అని డా. బందనపూడి ఆదిత్య కిరణ్ స్వరమహతి సంగీతాలయ నిర్వాహకులు కోరారు.

# గిరిజనులను, బంజారాలను చైతన్యవంతులను చేసిన స్ఫూర్తి ప్రదాత సేవాలాల్

**కూకట్ పల్లి నీలగిరి వార్త**

తండాల్లో చెట్టుకొకరు పుట్టుకొకరుగా సంచార జాతులుగా ఉన్న గిరిజనులను బంజారాలను చైతన్యవంతులను చేసి ఒకటిగా చేసిన సేవలాల్ మహారాజ్ గొప్పతనం ఎంత చెప్పినా తక్కువేనని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను కైతలాపూర్ రాఘవేంద్ర బస్తీలో కైలా ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సేవాలాల్ చిత్రపటానికి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సేవాలాల్ బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు నిరుపమానమన్నారు. సంచార జాతులుగా ఉన్న నాయక్ లను అభివృద్ధి బాటలో పయనించేలా చేసిన సేవాలాల్ సేవలు కీర్తించదగినవన్నారు. బంజారాలకు సంబంధించి అన్నివేళలా అందరికీ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, రతన్ నాయక్, భీమ్లా, హరి, బౌసింగ్, స్వామి గౌడ్ ,భీమారావు, కిషన్, కృష్ణ, లక్ష్మయ్య, సతీష్ రెడ్డి, కర్కే పెంటయ్య, ప్రతాప్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు , మొయిజ్ ,కృష్ణ రాజ్ పుత్, హుస్సేన్, గాదె శివ చౌదరి, సలీం, హరిప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# కమలానగర్లో వేవ్ సెలూన్ ఘనంగా ప్రారంభం

**హయత్ నగర్ నీలగిరి వార్త:**

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్ మెయిన్ రోడ్ లో శ్రీహరి వెంకట్ పృధ్వి భరత్ ఆధ్వర్యంలో నూతనంగా నెలకొల్పిన వేవ్ సెలూన్ ను సోమవారం రాత్రి పిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాస్కిగౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మొదట జ్యోతి ప్రజ్వలన చేసి నిర్వాహకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వసక్తితో ఎదిగేందుకు ఆసక్తి చూపడం చాలా అభినందనీయమని అన్నారు. నిర్వాహకులను అభినందించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ వనస్థలిపురం పరిసర కాలనీ వాసులకు అతి చెరువులో ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు మావద్ద కస్టమర్లకు నచ్చిన విధంగా వెరైటీ స్టైల్ లో కటింగ్ చేయబడునని , మెన్స్ ,ఉమెన్స్ లకు చేయబడతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# తప్పు చేయని రోహిత్ రెడ్డి నువ్వు ఎందుకు తప్పించుకొని తీరుగుతున్నావ్?

- కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**తాండూరు, ఫిబ్రవరి 16 నీలగిరి వార్త:**



తప్పు చేయని రోహిత్ రెడ్డి నువ్వు ఎందుకు తప్పించుకొని తీరుగుతున్నావ్? అని మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి ప్రశ్నించ్చారు. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుట్రలు కుతంత్రాలు చేసి ఓటర్లను భయబ్రాంతులకు గురిచేసిన కూడా తాండూర్ ప్రజల ఓటు దెబ్బతో ఓడిపోయిన రోహిత్ రెడ్డి, ఓటమిని జీర్ణించుకోక ఉన్మాదంతో కౌంటింగ్ సెంటర్ వద్ద రోహిత్ రెడ్డి ఎన్నికల విధులలో ఉన్న పోలీసు అధికారుల మీద దాడి చేసి తప్పించుకొని పారిపోయి పరారీలో ఉన్నారని వ్యాపోయారు. బహిరంగంగా దాడి చేసి ఎలాంటి తప్పు చేయలేదని సమర్ధించుకోవడం సిగ్గుచేటన్నారు. ఇది రోహిత్ రెడ్డి రౌడీయిజానకి నిదర్శనమని విమర్శించారు. ఎలాంటి నేరం చేయకపోతే చట్టం ముందుకు వచ్చి సమాధానం చెప్పలని డిమాండ్ చేశారు.చట్టాన్ని కాపాడే పోలీసుల మీద దాడి చేసిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పైన చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకోవాలని తాండూరు ప్రజలు కోరుకుంటున్నారన్నారు..అదే విధంగా చేసిన తప్పును కప్పిపుచ్చకోవాడనికీ అధికార పార్టీపై నిందలు మెపడం అనేది నీ పిరికితనంకు మరియు నీ దొంగ పనులకు నిదర్శనం అన్నారు. చట్టం తనపని తాను చేసుకుంటుందని, దీనిలో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని గుర్తు చేశారు.

# బీఆర్ఎస్ నేతలపై కేసును నిరసిస్తూ

- కౌన్సిల్ వాకౌట్ చేసిన బీఆర్ఎస్ కౌన్సిలర్ల

**తాండూరు,ఫిబ్రవరి 16 నీలగిరి వార్త :**

బీఆర్ఎస్ నేతలపై కేసును నిరసిస్తూబీఆర్ఎస్ కౌన్సిలర్లు కౌన్సిల్ వాకౌట్ చేశారు. సోమవారం ప్రమాణస్వీకారం చేసి కౌన్సిలర్లు వెనుదిరిగారు. అనంతరం తాండూరులోని పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ పంజుగుల శ్రీశైల్ రెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ తాండూరు మున్సిపలకు నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల ను సన్మానించి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.నూతన కౌన్సిలర్లు నాగలక్ష్మి అనంత్ రెడ్డి, బి అనిల్ కుమార్, ఎండి ఇర్షాద్, ఎండి జావిద్, పట్లోళ్ల దీప నర్సింలు, సురేష్ నాయక్, నవీన సంతోష్ గౌడ్, నసీరాబాను (ఎజాజ్), అవుసుల యోగానంద్, మహేశ్వరి, సుప్రీత కరుణాకర్ పాటిల్, రూప రుద్రు పాటిల్ ఉన్నారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి, ప్రమోదిని, పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు ఇర్ఫాన్, ఆసిఫ్, వరాల శ్రీనివాస్ రెడ్డి, శోభా రాణి, పరిమళ, బొంబిన, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి నర్సిరెడ్డి, నాయకులు సర్పంచ్ పాండురంగా రెడ్డి, మారేపల్లి వెంకట రెడ్డి, సిద్రలా శ్రీనివాస్, సంతోష్ గౌడ్, భీమ్ సింగ్, రజాక్, కరుణాకర్ పాటిల్, రుద్రు పాటిల్, వేణు గౌడ్, టిప్పు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయం నుండి బయటకు వస్తున్న బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు

# ప్రత్యేక పూజ, అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శివరాత్రి పర్వదినం సందర్భం పురస్కరించుకొని, కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బ్లాకు, ప్రేమ్ నగర్ కాలనీ ఏ బ్లాకులలో నెలకొన్న గుడిలలో సోమవారం రోజు జరుగుతున్న ప్రత్యేక పూజ, అన్నదాన కార్యక్రమాలలో కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ పాల్గొన్నారు. శివ లింగానికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులతో కలసి పాల్గొన్నారు. ప్రతి ఒక్కరికి ఆ దేవాధీ దేవుడు శివయ్య ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా సీనియర్ నాయకులు జే. బలరాం యాదవ్, ఎల్లారెడ్డి, అశోక్, చెంగయ్య, ఉజ్జిని శ్రీనివాస్, చలపతి, నర్సింహా రెడ్డి, రమేష్ యాదవ్, శారద, ఉజ్జిని శ్రీరామ్, నరేందర్ రెడ్డి, నాగరాజు యాదవ్, రంగారెడ్డి, వెంకటేష్, అభి అక్షయ్, మొహ్మద్ వసీం తదితరులు పాల్గొన్నారు.



# మదీనాగూడ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా ముందడుగు వేస్తున్న మిద్దెల మల్లారెడ్డి

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ సర్కిల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ శశిరేఖ ని కలిసి మదినగూడ డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలలో మదినగూడ డివిజన్ పరిధిలోని మంజీరా రోడ్డులో స్ప్రింగ్ వాల్యూ స్కూల్ ముందు ఉన్న డ్రైనేజ్ ని కల్వర్టుగా మార్చే విధంగా చూడాలని కోరిన మిద్దెల మల్లారెడ్డి. మదినగూడ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్ ఫేజ్ 3 లో గల పార్క్ ను అభివృద్ధి చేయమని కోరిన మిద్దెల మల్లారెడ్డి. నిరంతరం ప్రజల క్షేమమే ధ్యేయంగా ముందుకెళుతూ మదినగూడ డివిజన్ ను భవిష్యత్తులో సేవచేసే అవకాశం ఇస్తే గ్రేటర్ హైదరాబాద్ లోనే అత్యుత్తమ డివిజన్ గా తీర్చిదిద్దుతామని తెలియ జేశారు మిద్దెల మల్లారెడ్డి. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే అధికారులతో సమన్వయపరిచి సమస్యను క్లియర్ చేసే విధంగా చూస్తానని తెలియపరుస్తున్న మల్లారెడ్డి. భవిష్యత్తులో ప్రజలు మదీనాగూడ డివిజన్ కు సేవ చేసుకునే విధంగా దీవించి ముందుకు నడపాలని మిద్దెల మల్లారెడ్డి కోరారు.



# న్యాయవాది హత్యకు నిరసనగా ధర్నా

## - విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-16 నీలగిరి వార్త**

రంగారెడ్డి బార్ అసోసియేషన్ సభ్యుడు అత్తాపూర్ కు చెందిన న్యాయవాది మొహమ్మద్ ఖదీర్ అడ్వకేట్ ను దుండగులు అతిదారుణంగా హత్య చేయడాన్ని సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించారు. హత్యకు నిరసనగా సోమవారం స్థానిక కోర్టు న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులను బహిష్కరించారు. అనంతరం కోర్టు ఎదుట న్యాయవాదులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఇటీవల న్యాయవాదులపై దాడులు ఎక్కువయ్యాయని, న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. చట్టం తీసుకువచ్చేలా రాష్ట్రప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా కార్యాచరణ మొదలు పెడతామన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు పడాల శ్రీరాములు, జోగుల రమేష్, పడాల అంజయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, ఆవుల శివకృష్ణ, రుద్రారపు నర్సయ్య, చీకటి సంతోష్, దాసరి సత్యనారాయణ, చిలుక ఆనంద్, అంబాల నర్సయ్య, గుడ్ల వెంకటేష్ , వేముల స్నేహ, మదూరి పృథ్వీ, రుద్రారపు శ్యాం సుందర్ , ఆరేపల్లి రాహుల్ తదితరులు పాల్గొన్నారు..



# క్రీడలు యువతకు మానసిక ఉల్లాసం కలిగిస్తాయి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి నీలగిరి వార్త**



కూకట్పల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మ దినోత్సవం సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ కార్పొ రేటర్లు సమిష్టిగా బాలానగర్ డివిజన్లో నిర్వ హిస్తున్న ఎం కే ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మొదటి బాల్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువత కు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని అన్నారు బి ఆర్ యస్ పార్టీ కూకట్పల్లి నియోజక వర్గం కార్పొరేటర్ లు అన్ని డివిజన్ ల నుండి 10 టీం లతో క్రికెట్ మ్యాచులు నిర్వహించడం వలన కార్యకర్తలలో స్నేహపూరిత వాతావరణం నెలకొంటుంది అని అన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకుడు బాలానగర్ మాజీ కార్పొ రేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూటోర్నమెంట్ కోసం 10 టీంలు వచ్చాయి అని ఈరోజు లీగ్ మ్యాచ్ లు జరుగుతాయి అని రేపు సెమీఫైనల్ మరియు ఫైనల్ జరుగుతాయి అని తెలిపారు. 10 టీంలకు బోయిన పల్లి బ్లాస్టర్స్, బాలానగర్ వారియర్స్, ఫతేనగర్ ఫైటర్స్, మూసపేట టైటాన్స్, అల్లాపూర్ అవెంజర్స్, బాలాజీనగర్ చాలెంజర్స్, కె పి హెచ్ బి సూపర్ 11, బేగంపేట స్ట్రైక ర్, కూకట్పల్లి కింగ్స్,కో ఆర్డినేటర్ సతీష్ అరోరా నేతృత్వంలో బి ఆర్ యస్ యూత్ విక్టరీ 11 అని పేర్లతో పోటీకి సిద్ధ పడుతున్నాయి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా,మాజీ కార్పొరేటర్ లు మందడి శ్రీనివాస్ రావు, పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, పగుడాల బాబురావు, ముద్దం నరసింహ యాదవ్, మాధవరం రంగారావు,జూపల్లి సత్యనా రాయణ, మహేశ్వరి శ్రీహరి,సభిహ గౌసిద్దిన్ నియోజకవర్గం కు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాలొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం ముందు గురిజాల గోపి మౌన ప్రదర్శన

## - మోడీ నిరంకుశ నిర్ణయాలకు వ్యతిరేకంగా మౌన దీక్ష

**నీలగిరి వార్త ఫిబ్రవరి 16, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండల కేంద్రంలో..అంబేద్కర్ విగ్రహం ముందు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురజాల గోపి సోమవారం మౌన ప్రదర్శన చేపట్టారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాహుల్, రేణుకా చౌదరిలకు ఇచ్చిన ఉల్లంఘన నోటీసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ...ప్రధాని నరేంద్ర మోడీ తీసుకుంటున్న నిరంకుశ నిర్ణయాలకు నిరసనగా మౌన ప్రదర్శన చేపట్టినట్లు తెలిపారు.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ, రేణుకా చౌదరిలపై జారీ చేసిన సభా ఉల్లంఘన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని ఆరోపించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు.రాహుల్ గాంధీ, రేణుకా చౌదరి వంటి సీనియర్ నాయకులపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని, ఇది ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని గోపి పేర్కొన్నారు.ప్రభుత్వ..విధానాలకు వ్యతిరేకంగా తమ నిరసన కొనసాగుతుందని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే వరకు పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనం సరోజ, ఎండి షబానా,కోరి శ్యామల దేరంగుల సుజాత, రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం శైలజ, సౌజన్య డాకూరి, లక్కీశెట్టి హేమలత, మరియు సీనియర్ నాయకులు ఎండీ షేరిఫ్, పింగళి మాధవ రెడ్డి, వెంకట చారి, మరియు యువజన నాయకులు పార్టీ కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు..



# ప్రజల మధ్య ఉండి సమస్యలపై ఉద్యమిస్తేనే ప్రజలు గుర్తించి ఎన్నికల్లో ఆదరిస్తారు

## -సిపిఐ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**కరీంనగర్ నీలగిరి వార్త**

ప్రజల సమస్యల పరిష్కారం కోసం అను నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండి ఉద్యమిస్తేనే రానున్న ఎన్నికల్లో ప్రజలు గుర్తిస్తారని సిపిఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి సిపిఐ నాయకులకు హితవు పలికారు. సోమవారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో చిగురుమామిడి మండల పరిధిలోని సుందరగిరి,బొమ్మనపల్లి,కొండాపూర్,రేకొ ండ ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన సిపిఐ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమా వేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సిపిఐ శ్రేణులు పని చేయాలని,అందుకు గ్రామాల వారిగా కమిటీలు వేసుకొని ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని,గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకవెళ్లాలని, పరిష్కారం కాని యెడల ప్రజలను చైతన్య పరిచి ఉద్యమాలు నిర్వహించాల్సిన బాధ్యత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంపై ఉందన్నారు. ప్రధానంగా ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేందుకు,వరద కాలువ పనులు పూర్తి చేయించడానికి, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కరించాలని,రానున్న వేసవి కాలంలో త్రాగునీరు కొరత లేకుండా చేయడం కోసం పోరాడాలని,ప్రజా సమస్యలపై మిలిటెంట్ ఉద్యమాలు చేయకపోతే ప్రజలు గుర్తించరని,రోజు రోజుకు మారుతున్న సమకాలిన రాజకీయ సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల్లో ముందుకు సాగాలని సిపిఐ శ్రేణులకు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలో సిపిఐ బలంగా ఉన్నందున గతంలో ఏ విధంగానైతే ఎంపీపీ,జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకుని ప్రజల కోసం



పనిచేసామో దాన్ని స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని,మండలంలో ఏ అభివృద్ధి జరిగినా అది కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధులేనని,అభివృద్ధిని ప్రజలకు వివరించాలని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక ఎంపీటీసీ స్థానాలు గెలుచుకోవాలని, జెడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా సిపిఐ కార్యకర్తలు పనిచేయాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, హుస్నాబాద్ నియోజక వర్గ కన్వీనర్ జాగీరు సత్యనారాయణ, చిగురుమామిడి మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, గూడెం లక్ష్మి,జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,చాడ శ్రీధర్ రెడ్డి, బోయిని వల్లభాయ్ పటేల్,మావురపు రాజు, తేరాల సత్యనారాయణ,గ్రామ శాఖ కార్యదర్శుల ఎనగందుల రాజు, అల్లేపు జంపయ్య, నీల వెంకన్న,చిగురుమామిడి వార్డు సభ్యురాలు రాకం అంజవ్వ తదితరులు పాల్గొన్నారు

# అక్కమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన బయ్యారం సర్పంచ్

**బయ్యారం నీలగిరి వార్త ఫిబ్రవరి 16.**

బయ్యారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు కొండూరి రవి కుమార్ మాతృమూర్తి అక్కమ్మ అనారోగ్యకారణంతో మృతి చెందారు. బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమలో మహబూబాబాద్ పార్లమెంట్ లీగల్ అడ్వయిజర్ గుగులోత్ కిషన్ నాయక్, మహబూబాబాద్ కిసాన్ సెల్ ప్రధానకార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు,తాటి జనార్ధన్,నందగిరి భద్రయ్య,నందిపాటి బవాని,రిటైర్డ్ ఆర్మీ తుపాకుల సతీష్, కంకటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వార్డు సభ్యులకు శిక్షణా తరగతులు ప్రారంభించిన ఎం పీ డీ ఓ ముత్యాలరావు

**నీలగిరి వార్త ఫిబ్రవరి 16, పినపాక ప్రతినిధి.**

తెలంగాణ పంచాయతీరాజ్ కమిషనర్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసరించి పంచాయతీరాజ్ చట్టం 2018 పై అవగాహన కల్పించుటకు నూతన ఎన్నిక కాబడిన అశ్వాపురం మండలంలోని వార్డు సభ్యులకు రెండు విడుతలుగా ఐదు రోజులపాటు మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించబడుతోంది.. ందులో బాగంగా మొదటి విడత శిక్షణ కార్యక్రమం ది.16-02-2026 నుండి 20-02-2026 వరకు నిర్వహించబడగా, ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ జి. ముత్యాల రావు ప్రారంభించారు. మొదటి విడతలో 12 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, ఐదు రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ వార్డు సభ్యులు సమర్థంగా వినియోగించుకుని తమ గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.రెండవ విడత శిక్షణ కార్యక్రమం మిగిలిన 12 గ్రామ పంచాయతీలకు ది.23-02-2026 నుండి 27-02-2026 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గారు ముత్యాల రావు, యూడీసీ శ్రీమతి డి. పద్మావతి , అశ్వాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి దాసరి మల్లేశం, టీఓటీలు మరియు వివిధ గ్రామాల గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు..






# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు

**నీలగిరి వార్త యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 16**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో ఇంకా మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం మోటకొండూర్ మండలం మాటూరు గ్రామంలో నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు పరిశీలించిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని,వాటిలో ఎన్ని ఇండ్లు నిర్మాణాలు పూర్తి అయ్యి అవి ఏ ఏ దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడుతూ. ఇప్పటి వరకు నిర్మాణం అయినంత వరకు బిల్లులు వచ్చాయా అని అడిగితే 3, బిల్లులు వచ్చాయా అని లబ్ధిదారులు కలెక్టర్ కు తెలిపారు. మిగిలిన పనులు కూడా పూర్తి చేస్తే చివరి బిల్లు కూడా వస్తుందని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఉపాధి హామీ జాబ్ కార్డు లేదని తెలుపడంతో వెంటనే పంచాయతీ కార్యదర్శి కి ఫోన్ చేసి జాబ్ కార్డ్ ఇప్పించాలని ఆదేశించారు. రెండో విడతలో కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది కాబట్టి మీ గ్రామంలో ఇప్పటి వరకు మంజూరు అయినంత వరకు ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేస్తే కొత్త ఇండ్లు మంజూరు అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# 45 వ వార్డు కౌన్సిలర్ గా గెలిపించిన వార్డు ప్రజలందరికీ ధన్యవాదములు

**- 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

మున్సిపల్ ఎన్నికల్లో 45 వ వార్డు నుంచి తనను మూడవసారి కౌన్సిలర్ గా గెలిపించిన వార్డు ప్రజలకు వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ధన్యవాదములు తెలియజేశారు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయం నందు గండూరి పావని కృపాకర్ కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వార్డులో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మూడవసారి కౌన్సిలర్ గా గెలిపించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. గత పది సంవత్సరాలలో వార్డు ప్రజలకు తాను బిఆర్ఎస్ ప్రభుత్వం లో మాజి మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించానని, ఇక ముందు కూడా వార్డు అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో లేనప్పటికీ కూడా వార్డులోని సమస్యలు పరిష్కారానికి తనంతు కృషి చేస్తానని, తనకు సహకరిస్తున్న వార్డు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన మొరిశెట్టి నివేదిత లక్షాది కి, వైస్ చైర్మన్ గా ఎన్నికైన షఫి వుల్లాకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు గండూరి



పావని కృపాకర్ దంపతులను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తల్లాడ శేషగిరి రావు, తల్లాడ రామచంద్రయ్య, ఎండి లతీఫ్, వెంకటరెడ్డి, రవితేజ, కొండ శోభ, కందికొండ నాగరాజు, నర్సింహ, మేడిగ ఉమ, శైలజ , ఉప్పల మంజుల, జ్యోతి, రేష్మ బేగం, రాధ, తండు రేణు, కుక్కడపు బిక్షం, సందీప్, కార్తీక్, శివ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# కోల్ ముంతల్ పహాడ్ జి పి వివో భవన్ కు భూమి పూజ

దేవరకొండ నీలగిరి వార్త

మహిళల ఆర్థిక బలోపతానికి వివో భవనాలు నిర్మించి మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య ఉద్దేశమని కొలిముంతల్ పహాడ్ సర్పంచ్ రమావత్ సరస్వతి రవినాయక్ అన్నారు.కొలిముంతల్ పహాడ్ గ్రామపంచాయతీ లో వివో బిల్డింగ్ (సంఘ బంధం) కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిపి సెక్రెటరీ నరేందర్ రెడ్డి ,పి ఆర్ ఏ ఈ ఇందిరా, సంఘ బంధం అధ్యక్షురాలు ధనలక్ష్మి, వివో శ్రీరాములు, వార్డు సభ్యులు బొడ్డుపల్లి మల్లయ్య, సీతారాం, గ్రామ ప్రజలు వసుకుల లక్ష్మణ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరించారు

**- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి సూర్యాపేట మున్సిపాలిటీని ప్రజలు హస్తగతం చేశారు**

**- ప్రజా సమస్యలను గాలికి వదిలిన బిఆర్ఎస్ కు బుద్ధి చెప్పారు.**

**- పేటలో కాంగ్రెస్ మున్సిపల్ ఎన్నికల భారీ విజయోత్సవ ర్యాలీ**

**-ఎ అడుగడుగున జన నీరాజనం... దామన్నకు ఈ విజయం అంకితం అంటూ నినాదాలు.**

**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తాం.**

**- మమ్మల్ని నమ్మి ఇంత అఖండ మెజారిటీ ని అందించిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు**

**- చైర్ పర్సన్, వైస్ చైర్మన్ కు 31 మంది కాంగ్రెస్ , 3 స్వతంత్ర కౌన్సిలర్ల మద్దతు**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

గత రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరించి కాంగ్రెస్ పార్టీకి మున్సిపాలిటీలో తిరుగు లేని విజయాన్ని అందించారని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యం.డి. అంజద్ అలి అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీలో 31 స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ తన కౌన్సిలర్లతో పాటు మరో ముగ్గురు స్వతంత్ర కౌన్సిలర్లను కలుపుకొని చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ని, వైస్ చైర్మన్ గా మహమ్మద్ షఫీ ఉల్లా లను ఎన్నుకొని సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పట్టణంలో భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు ఆధ్వర్యంలో ప్రధాన వీధుల గుండా మున్సిపల్ పాలక వర్గం తో కలసి భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీలో ప్రజలు కాంగ్రెస్ ను ఆదరించారని అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టి సూర్యాపేట మున్సిపాలిటీ హస్తగతం చేశారన్నారు. గత పది ఏళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రజా సమస్యలను గాలికి వదిలిందని అందుకే ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. గత ప్రభుత్వాల్లో జాతీయ రహదారిపై ఉన్న సూర్యాపేట జిల్లా కేంద్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ













హయాంలో సూర్యాపేట మున్సిపాలిటీ అన్ని రంగాల్లో ఆదర్శంగా ఉంచి అభివృద్ధిలో నెంబర్ వన్ గా చేస్తామన్నారు. ప్రజాసేవ చేయాలనే కృత నిశ్చయంతో ఉన్న నాయకులకే పార్టీ టికెట్లు కేటాయించిందని అదే తమ అభ్యర్థుల విజయానికి కారణమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లంతా నిబద్ధతతో ప్రజాసేవ కోసం ముందుకు వచ్చారని వారంతా ప్రజల మధ్యలో ఉంటూ ఎప్పుడు ఎలాంటి సమస్య వచ్చిన అండగా ఉంటారన్నారు. సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మొరిశెట్టి నివేదిత లక్షాది ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలందరికీ అందిస్తారని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వీధివీధిలో ప్రజలు జననిరాజనాలు పలికారు. సూర్యాపేట మున్సిపాలిటీ హస్తగతం కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఈ విజయం మాజీ మంత్రి దివంగత రాంరెడ్డి దామోదర్ రెడ్డికి అంకితమంటూ నినాదాలు చేశారు. ఈ ఎన్నికల్లో టికెట్ దక్కని నాయకులకు కో ఆప్షన్, రాష్ట్ర స్థాయిలో డైరెక్టర్ పదవులను నియమించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా కుమ్మరికుంట్ల వేణుగోపాల్ ను అధిష్టానం అనుమతితో ఖరారు చేసినట్లు డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య ప్రకటన విడుదల చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మొరిశెట్టి నివేదిత లక్షాధికి అభినందనలు

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్**

నీలగిరి వార్త, సూర్యాపేట:-



సూర్యాపేట మున్సిపాలిటీ చైర్మన్ గా 34 మంది కౌన్సిలర్ ల మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నికైన మొరిశెట్టి నివేదిత లక్షాది కి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మొరిశెట్టి నివేదిత లక్షాది ని కౌన్సిలర్ గా గెలిపించిన 46 వవార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ గా ఆర్యవైశ్య మహిళకు అవకాశం ఇచ్చిన రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, ఏఐసి సభ్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ లకు, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య కు ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆర్యవైశ్య మహిళ కు మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. పట్టణం లోని ఆర్యవైశ్యుల మద్దతు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ కి వుంటుందని తెలియజేశారు.

# దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ సన్మానించిన పట్టణ పద్మశాలి మహిళా సంఘం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు ను పట్టణ పద్మశాలి మహిళ సంఘం సోమవారం శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ మొట్టమొదటిసారి పద్మశాలి మహిళ కు చైర్పర్సన్ అవకాశం రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సైతం మరిన్ని పదవులు అధిరోహించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వనం చంద్రకళ అధ్యక్షులు చేరుపెల్లి జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గంజి యాదమ్మ, కోశాధికారి సంగిశెట్టి జోత్స్న, ఏషాల అలివేలు,గుర్రం విజయలక్ష్మి మాకం సువర్ణ, చిలివేరు యాదమ్మ చిలువేరు ముత్తమ్మ, గాజుల యాదమ్మ, చిలువేరు నిర్మల, గంజి యాదేశ్వరి,మునగపాటి చంద్రకళ, చిలువేరు చంద్రమౌళి, గంజి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ మున్సిపల్ తొలి మహిళ చైర్ పర్సన్ గా పున్న శైలజ వెంకటేశ్వర్లు ఎన్నిక

దేవరకొండ నీలగిరి వార్త





దేవరకొండ తొలి మహిళ మున్సిపల్ నూతన చైర్పర్సన్ గా పున్న శైలజ వెంకటేశ్వర్లు ఎన్నిక సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగింది. అధికారిక కాంగ్రెస్ పార్టీ 13 మంది కౌన్సిలర్లతో చైర్ పర్సన్ ఎన్నిక జరిగింది .చైర్పర్సన్ గా దేవరకొండ పట్టణంలోని 20 వార్డు కౌన్సిలర్ పున్న శైలజ వెంకటేశ్వర్లు ను ఎన్నిక చేశారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను చైర్మన్ గా ఎన్నుకున్న కౌన్సిలర్ల కు వార్డు ప్రజలకు, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. దేవరకొండ పట్టణాన్ని పార్టీలకు అతీతంగా 20 వార్డుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, లు పాల్గొన్నారు.

**కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

నూతనంగా దేవరకొండ పట్టణ మున్సిపల్ తొలి మహిళ చైర్ పర్సన్ గా ఎన్నికైన పున్న శైలజ వెంకటేశ్వర్లు ను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఏ సిరాజ్ ఖాన్, డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి ,హనుమంతు వెంకటేష్ గౌడ్, సిరందాసు కృష్ణయ్య, నజీర్ అహ్మద్, మాకం మహేష్ సువర్ణ , గుర్రం నిరంజన్, తదితరులు ఉన్నారు.

# వ్యాసరచన పోటీలలో జిల్లాస్థాయిలో బహుమతులు పొందిన

**- బచ్పన్ అండ్ ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ దేవరకొండ విద్యార్థులు**

దేవరకొండ నీలగిరి వార్త

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వినియోగం దాని పర్యవసనాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది.ఈ వ్యాసం పోటీలలో తమ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో బహుమతులు సాధించారని, పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ +. జంగయ్య, ప్రిన్సిపాల్ దీ.నిశ్చల తెలియజేశారు. విద్యార్థుల్లోసృజనాత్మక శక్తులను వెలికితీయడానికి ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలియజేశారు.ఈ పోటీలలో మా పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి నైనికా బ్లాసమ్ పదవ తరగతి ద్వితీయ బహుమతి, వి.దీక్ష 9వ తరగతి తృతీయ బహుమతి, అయేషా మెహరూన్ 9వ తరగతి నాలుగో బహుమతి ,అభినవ్ బింద్ర 9వ తరగతి 5 వ బహుమతి, ఇన్షిరా ఎనిమిదో తరగతి 8వ బహుమతి ,పొందడం జరిగినది. వీరితోపాటు 30 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రములుబీసీ జాతీయ సంఘం అధ్యక్షులు ఆర్ .కృష్ణయ్య చేతుల మీదుగా ఈరోజు సాయి రమ్య ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అందజేయడం జరిగినది. ప్రతి విద్యార్థిలో కూడా సామాజిక అవగాహనకు సంబంధించిన కార్యక్రమాలు సదస్సులు నిర్వహించి విద్యార్థులలో ఉన్న తెలివితేటలను సృజనాత్మక శక్తులను వెలికితీయడానికి అవకాశం ఉంటుందని. విద్యార్థులను ప్రోత్సహించడానికి ఎటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వారు తెలియజేశారు.





# 9వ వార్డు కౌన్సిలర్ గా ప్రమాణస్వీకారం చేసిన ముత్యాల చంద్రకళ

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణ తొమ్మిదో వార్డ్ బి ఆర్ ఎస్ కౌన్సిలర్ ముత్యాల చంద్రకళ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొమ్మిదవ వార్డు సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఓట్లు వేసిన వార్డు ప్రజలకు తాను కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. వార్డులో ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికి దశలవారీగా పరిష్కరిస్తానని తెలిపారు. సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందిస్తానని తెలిపారు. ఏ సమస్య ఉన్న తన సోదరులు తన తండ్రికి సైతం తెలుపవచ్చని ఆమె పేర్కొన్నారు.





# దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ ను ఆహ్వాన పత్రం అందజేత

దేవరకొండ నీలగిరి వార్త

పద్మశాలి సమాజ ఆశాజ్యోతి స్వాతంత్ర సమరయోధులు బహుజన హృదయ సామ్రాట్ స్వర్గీయ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణకు రావలసిందిగా కోరుతూ ఆహ్వానాన్ని దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజా వెంకటేశ్వర్లకు సోమవారం అందించారు. ఈనెల 20న చింతపల్లి మండలం వీటి నగర్ గోడు కొండ్ల మాల్ లో ఏర్పాటు చేయనున్న ఆచార్యకొండ లక్ష్మణ్ బాపూజీ కౌన్సిల్ విగ్రహావిష్కరణకు రావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రాన్ని గోడు కొండ్ల (మాల్ ) పద్మశాలి సంఘం నాయకులు ఆహ్వాన పత్రాన్ని అందించారు.



## మునగాలమండల కేంద్రంలో"అంగరంగ వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 16**

మునగాల:మండలకేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో 48వ వార్షికోత్స సందర్భంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా గోవిందమ్మ సమేతంగా జగద్గురు వీరబ్రహ్మేంద్ర స్వామి ఎదుర్కోళ్ల ఏర్పాటు చేశారు. అనంతరం నిర్వహించిన కళ్యాణం లో గ్రామానికి చెందిన సాయి గాయత్రి కరస్పాండెంట్ అర్వపల్లి శంకర్ దంపతులు పీటలపై కూర్చోగా పురోహితులు బాణాల లక్షణాచారి కళ్యాణాన్ని వేద మంత్రోచ్చారణ నడుమ నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరై కన్నుల పండుగ గా తిలకరించారు, సోమవారం దేవాలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం రాత్రి పురవీధుల్లో స్వామివారిని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు, ఈకార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు ఇనుగుర్తి వీరాచారి, దేవాలయకమిటీసభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## దళితులను రక్షించెందుకే జాతీయ ఎస్సీ కమిషన్

- రాజేష్ హత్య కేసు పై జాతీయ ఎస్సీ కమిషన్ అధికారులపై ఆగ్రహం...
- కర్ల రాజేష్ హత్య కేసు పై చార్జ్ షీట్ ఎందుకు వేయలేదు...
- సీఐతోపాటు వెంటనే ఎస్ఐని సస్పెండ్ చేయాలి...
- రాజేష్ డెడ్ బాడీ ని రీపోస్టుమార్టం చేయాలి...
- కమిషన్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోతే ఎస్సీ ఎస్టీ సెక్షన్ 4 ప్రకారం అధికారులు అందరికీ చర్యలు తప్పవు......
- రాజేష్ తల్లి కి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేయాలి...
- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ స్పష్టం....

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 16**

మునగాల:దళితులను రక్షించేందుకు జాతీయ ఎస్సీ కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ స్పష్టం చేశారు. సోమవారం కోదాడ పట్టణంలో ఇటీవల పోలీసు లాక్ అప్ డెత్ కు గురైన కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేష్ తల్లి లలితమ్మతో రాజేష్ మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ నుండి మంజూరైన పెన్షన్ పత్రాన్ని జిల్లా కలెక్టర్ నందలాల్ పవర్,అడిషనల్ డీజీ చౌహన్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సమక్షంలో అందజేశారు. అనంతరం కోదాడ ఆర్డీవో కార్యాలయంలో ఉన్నత స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కేసు వివరాలను అధికారులతో దర్యాప్తు చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కర్ల రాజేష్ కేసు పత్రికల్లో చూసి ఎస్సీ కమిషన్ సుమోటో కింద కేసు నమోదు చేసిందన్నారు. కమిషన్ కేసులో ప్రవేశించిన అనంతరం ఎఫ్ఐఆర్ చేశారని అంతకు ముందు జరగలేదన్నారు. రాజేష్ మృతి పై నేటి వరకు ఛార్జ్ షీట్ ఎందుకు వేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులో బాధ్యులైన సిఐని సస్పెండ్ చేయడమే కాదు ఎస్సైని వారం రోజుల్లో సస్పెండ్ చేయాలని అడిషనల్ డీజీ,జిల్లా ఎస్పీని ఆదేశించారు. పది రోజుల్లో రీ పోస్టుమార్టం చేసి నివేదికను అందించాలని ఆదేశించారు. జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ సెక్షన్ 4 ప్రకారం కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు జవాబు ఇవ్వకపోతే నిర్లక్ష్యపు చట్టం ప్రకారం సస్పెన్షన్ తో పాటు ఆరు నెలలు జైలు ఉంటుందని హెచ్చరించారు. రాజేష్ తల్లికి మూడు రోజుల్లో ఉద్యోగం, పెన్షన్, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, మూడు ఎకరాల భూమి ఆరు నెలల్లో ఇచ్చేందుకు కలెక్టర్ అంగీకరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, అడిషనల్ డీజీ చౌహాన్, కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ పవర్, ఎస్పీ నరసింహ,ఆర్డీవో సూర్యనారాయణ, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవిందు నరేష్ మాదిగ,ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, 34 వ వార్డు కౌన్సిలర్ గంధం బాలేంద్ర, పాండు,బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి వంగవీటి శ్రీను,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు యలమర్తి రాము, కొండపల్లి ఆంజ నేయులు, వడ్డేపల్లి కోటేష్, యాతాకుల రాజన్న, కుడుముల శ్రీను, ఏపూరి సత్యరాజు, పాతకోట్ల నాగరాజు మాదిగ, కొత్తపల్లి అంజయ్య మాదిగ, లంజపల్లి శ్రీను మాదిగ, గుడిపాటి కనకయ్య మాదిగ,పిడమర్తి వెంకట్రావు , బిజెపి నుండి నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయ్య,అంజి యాదవ్, బచ్చలకూరి ప్రసాద్, చింత్రాల బాలచంద్రుడు తదితరులు పాల్గొన్నారు....



## కాంగ్రెస్ , బి ఆర్ ఎస్ లకు వ్యతిరేకంగా పోరాడే ఏకైక పార్టీ బిజెపి

- అభివృద్ధి పట్ల, ప్రజల పట్ల ఆ రెండు పార్టీలు వ్యవహరించిన తీరు దారుణం..
- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు బీజేపీ గైర్హాజరైన సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు

**జమ్మికుంట: ఫిబ్రవరి 16, నీలగిరి వార్త**

కాంగ్రెస్ , బి ఆర్ ఎస్ లకు వ్యతిరేకంగా పోరాడే ఏకైక పార్టీ బిజెపి అని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించే ఆ పార్టీలకు ఏ విషయంలోనూ మద్దతు ఇచ్చే ప్రసక్తి లేదని , అందుకే జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియకు దూరంగా ఉన్నామని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం రోజున జమ్మికుంట పట్టణ మున్సిపాలిటీకి జరిగిన చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ఉత్కంఠ భరితంగా సాగింది. బి ఆర్ ఎస్ 12, కాంగ్రెస్10 , బిజెపి4, స్వతంత్రులు 4 స్థానాలలో గెలుపొందారు. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీకి రాకపోవడంతో ఇక్కడ బీజేపీ, స్వతంత్ర అభ్యర్థులు కీలకంగా మారారు. ఈ నేపథ్యంలో బిజెపి చైర్మన్ ఎన్నికల ప్రక్రియలో పాల్గొన కూడదనే నిర్ణయం తీసుకుంది. బిజెపి ఓటింగ్ కు దూరంగా ఉంది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పై వ్యాఖ్యలు చేసి మాట్లాడారు. బి ఆర్ ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు అధికారం కోసం తప్ప ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం చేసిందేమీ లేదన్నారు. గత బిఆర్ఎస్ , నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు పెద్ద తేడా ఏమీ లేదన్నారు. ఆ రెండు ప్రభుత్వాలు ప్రజల పట్ల వ్యవహరించిన తీరు దారుణం అన్నారు. ప్రజలను గోస పెట్టే ఆ పార్టీలకు మద్దతు ఇవ్వకుండా ఉండాలని పార్టీ నిర్ణయం తీసుకొని చైర్మన్ ఎన్నిక కు పోటీకి దూరంగా ఉండటం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ,కనుమల గణపతి, ఆకుల రాజేందర్, మాడ వెంక రెడ్డి, బిజెపి కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్ ,కొలకాని రాజకుమారి, గుర్రం కావ్య పరశురాములు, తూర్పాటి చందన శంకర్, తదితరులు పాల్గొన్నారు



## "పంది గాలమ్మ మృతి బాధాకరం

**- పంది గాలమ్మ, దశదిన కార్యక్రమానికి దాతల సహకారంతో25000/నగదు"**

- "50కేజీల రైస్ అందజేసిన విజయరాఘవపురం అంబేద్కర్ యువజన సంఘం"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 16**

మునగాల:మండలపరిధిలోని విజయరామ పురం గ్రామంలో మూడు దశాబ్దాల క్రితం స్థాపించబడిన అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అభివృద్ధికి సామాజిక సేవా కార్యక్రమాలకు అగ్రగామిగా నిలుస్తుంది, అంబేద్కర్ యువజన సంఘం గ్రామ పెద్దలసహకారంతో, యువతలో సామాజిక స్పృహ పెంచే విధంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రతి కుటుంబానికి తోడ్పాటుగా నిలుస్తుంది, ఈ క్రమంలోనే గ్రామానికి చెందిన పంది గాలమ్మ, అనారోగ్యంతో మరణించడం జరిగింది, వారి కుటుంబానికి దశదిన కార్యక్రమానికి, సోమవారం అంబేద్కర్ యువజన సంఘం వారు గ్రామ పెద్దల సహకారంతో 50 కేజీల రైసు, 25000/ వేలరూపాయల నగదును అందజేశారు, ఇలాంటి సందర్భాలలో దుఃఖంలో ఉన్న కుటుంబాలకు చేయూతనిస్తూ, అంబేద్కర్ యువజన సంఘం ఎల్లప్పుడూ ముందుండి స్ఫూర్తిదాయకంగా వ్యవహరించడం ఒకగొప్ప విషయం,నిజంగాఈసంఘం కార్యకలాపాలు అంబేద్కర్ ఆలోచనలతో, సామాజిక న్యాయం,భావజాలంతో ముందు కుసాగుతున్నాయి, ఈకార్యక్రమంలో, అంబేద్కర్ యువజనసంఘం అధ్యక్షుడు కత్తి శ్రీను,గౌరవఅధ్యక్షులు రేమిడాల లింగయ్య,ఉపసర్పంచ్ కత్తి వెంకటేశ్వర్లు,మాజీఉపసర్పంచ్ కత్తికోటయ్య, సోమపంగురాములుకత్తి గోపి, కొత్తపల్లి అంజయ్య, సోమపంగు రమణయ్య,కత్తి వెంకటేశ్వర్లు, కొత్తపల్లి నరసయ్య, కత్తి శ్రీను,ఈరి ఎంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## కోటగడ్డలో వైభవంగా శివపార్వతుల కల్యాణ వేడుకలు

**బయ్యారం నీలగిరివార్త: ఫిబ్రవరి 16.**

బయ్యారం మండలంలో ప్రసిద్ధిగాంచిన అతి పురాతన కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రిని పురస్కరించుకొని శివ పార్వతుల కళ్యాణం ఆలయ ధర్మకర్త కుంజా బిక్షమయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు తీరుగరి యాదగిరి స్వామి చేతుల మీదుగా కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణంలో ఆలయ ధర్మకర్త కుంజా బిక్షమయ్య,భువనేశ్వరి దంపతులు,నూతక్కి రంజిత్ కుమార్, అన్నపూర్ణ,పసనాది వెంకన్న ధనలక్ష్మి, పసనాది రాజా శిరీష,సర్పంచ్ కాయం వరలక్ష్మి నర్సింహారావు దంపతులు, వంగురు నిఖిల్ దంపతులు,కామినేని రామాచారి దంపతులు,పర్షిక వీరస్వామి నవ్య దంపతులు,వట్టం బుచ్చిబాబు శ్రీమతి దంపతులు పిటల మీద కూర్చొని కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ పెద్దలకు,గ్రామస్తులకు,ఆలయ నిర్వాహకులు కుంజా బిక్షమయ్య,భువనేశ్వరిలకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.



## కోదాడ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం

- చైర్‌పర్సన్‌గా ఎర్నేని కుసుమ, వైస్ చైర్మన్‌గా దేవరపల్లి మల్లీశ్వరి
- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పర్యవేక్షణలో ఏకగ్రీవ ఎన్నిక

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 16**

మునగాల:కోదాడ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల పర్వం సోమవారం లాంఛనంగా ముగిసింది. అంచనాల ప్రకారమే కోదాడ పురపాలక పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. హైదరాబాద్ శిబిరం నుంచి కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి స్వయంగా బస్సులో మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. 35 మంది కౌన్సిలర్లు ఉన్న మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ పదవికి ఎర్నేని కుసుమ పేరును కందుల కోటేశ్వరరావు ప్రతిపాదించగా, షఫీ బలపరిచారు. వైస్ చైర్మన్ పదవికి దేవరపల్లి మల్లీశ్వరి పేరును కొల్లా కోటిరెడ్డి ప్రతిపాదించగా, షాబుద్దీన్ బలపరిచారు. ఇతర అభ్యర్థులు ఎవరూ పోటీలో లేకపోవడంతో వీరి ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవిలు ప్రకటించి, ప్రమాణ స్వీకారం చేయిం చారు. పట్టణ అభివృద్ధికి పాలకవర్గం సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి పట్టణ సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు మధ్య ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల నాయకత్వంలో కోదాడను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతాం అని నూతన చైర్‌పర్సన్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్లకు అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం నాయకులు కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేసుకొని బాణాసంచా కాల్చి సంబరాలు ఘనంగా నిర్వహించారు.




## సిరిపురంలో శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి కళ్యాణం

**నీలగిరివార్త: రామన్నపేట మండలం ఫిబ్రవరి 16**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలోని శ్రీ పార్వతీ పరమేశ్వర దేవస్థానంలో ఉదయం 6 గంటలకు గణపతి పూజ రుద్ర నవగ్రహ పూజ , హోమము మరియు 108 కలశాలతో పూజ చేసిన గంగాజలముతో స్వామి వారికి అభిషేకం నిర్వహించడం జరిగింది. ముత్యాల తలంబ్రాలు సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి, పట్టు వస్త్రాలు సిరిపురం చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో తీసుకురావడం జరిగింది. 11 :15 స్వామివారి కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు కళ్యాణ అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి, శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ రాపోలు రమేష్, ఉప సర్పంచ్ మూడు దొడ్ల అనూష రమేష్, వలిగొండ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగి రెడ్డిమల్లారెడ్డి, సీతారామాంజనేయ స్వామి చైర్మన్ అప్పం రామేశ్వరం, మాజీ సర్పంచులు రాపోలు నిర్మల నరసింహ,అప్పం లక్ష్మీ నర్సు, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి ,బండ శీనువాస్ రెడ్డి, కూనూరు రమేష్, పున్న అమరేందర్, పార్వతీ పరమేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తలు సూదిని చంద్రారెడ్డి, బలుగూరి లింగస్వామి, పబ్బు వెంకటేష్, మామిడి చందన, కొంగరి జంగయ్య, ఏళ్ల సునీత, సింగం నరసింహ, సంగిశెట్టి గణేష్, దంతూరి యాదగిరి, పున్న విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్లో ఘట్టమనేని మహేష్ బాబు క్యాలెండర్ ఆవిష్కరించిన

- ఓరుగల్లు ముద్దుబిడ్డ ప్రముఖ మాటల రచయిత కాసర్ల శ్యామ్,
- వరంగల్ జిల్లా మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు గాంధీ నవీన్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పిన్నవారి స్ట్రీట్ వరంగల్ లో సూపర్ స్టార్ కృష్ణ కుమారుడు ఘట్టమనేని మహేష్ బాబు క్యాలెండర్ను ఓరుగల్లు ముద్దుబిడ్డ ప్రముఖ పాటల రచయిత సింగర్ కాసర్ల శ్యామ్ చెతుల మీదుగా విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహేష్ బాబు ప్యాన్స్ అధ్యక్షుడు గందే నవీన్ మాట్లాడుతు మాచిన్ననాటి మిత్రుడు కాసర్ల శ్యామ్ ఇప్పటి కి 200 పాటలను రచించి కోన్ని పాటలను పాడి తెలుగు ప్రజల మనసును దోచుకున్న వ్యక్తి కింది స్థాయి నుంచి ఉన్నత శిఖరాలను అందుకునటువంటి మా మిత్రుడు రానున్న సినిమా క్రిష్ణా జయ క్రిష్ణా మూవీలో కూడ పాటలు రచించిన నా మిత్రుడు మా మహేష్ బాబు క్యాలండర్ ఆవిష్కరించి అతనికి రానున్న మహేష్ బాబు సినిమా లో మహేష్ బాబు దరించిన ప్రకత్యేకమైన లాకేట్ ను వారి మేడలో వేయ్యడం జరిగింది వరంగల్ భద్రకాళి గుడి ధర్మకర్త అనంతుల శ్రీనివాస్ ఈ లాకేట్ లను మహేష్ ప్యాన్స్ వారందరికి ఇవ్వడం



జరిగింది మా తరుపున దన్యవాదములు తెలిజేస్తునాం. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహేష్ బాబు ప్యాన్స్ జిల్లా అధ్యక్షులు గందే నవీన్, ఉప్పుల అనిల్ కుమార్, వడిచెర్ల ప్రసాద్,చెల్పుర్ రవి కుమార్,బాను సంతోష్, వెనిశెట్టి వెంకన్న, కళ్యాన్, రాము , శివ, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సుడిగుండంలో విద్యావ్యవస్థ

- విద్యార్థుల సమస్యలపై ఎఐఎస్ఎఫ్ సమరశీల ఉద్యమాలు.
- ఎఐఎస్ఎఫ్ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.- ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్.
- మహాసభల గోడ పత్రికలు ఆవిష్కరణ.

వరంగల్ విద్యార్థుల సమస్యలపై నిరంతర ఉద్యమిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, సమస్యల సుడిగుండంలో, సకల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విద్యారంగాన్ని కాపాడలేని నిస్సహాయక స్థితిలో పాలక వర్గాలున్నాయని, విద్యార్థులు మత రాజకీయాలను తరిమి కొట్టాలని, విద్య వ్యతిరేక విధానాలపై విద్యార్థులు ఉద్యమించాలని, ఫిబ్రవరి 18 నుండి 20 వరకు, మూడు రోజుల పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే ఎఐఎస్ఎఫ్ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ పిలుపునిచ్చారు. సోమవారం వరంగల్ జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ జంక్షన్ లో ఎఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఎఐఎస్ఎఫ్ 4వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ మాట్లాడుతూ అందరికీ విద్య పేరుతో కొందరికే (కొనగలిగే వారికే) విద్యను పరిమితం చేసిన ఘనత మన పాలకులదని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలను సృష్టిస్తున్నారని ఆరోపించారు. భారత దేశంలో 90 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏకైక విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్ అని, దేశంలో, రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై నిరంతర విద్యార్థుల పక్షాన నిలుస్తూ ఉద్యమాలు చేస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, కేంద్రంలో అధికారంలో బిజెపి ప్రభుత్వం విద్యార్థుల తరగతి గదుల్లో మత విద్వేషాలు రెచ్చగొడుతూ విద్యార్థులను రాజకీయంగా ఓట్ల కొరకు వాడుకుంటున్నారని, తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులున్న తెలంగాణ విద్యార్థులకు కేంద్రం నుండి తీసుకు వచ్చిందేమీ లేదని మండిపడ్డారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పాలక వర్గాలకు ఎలాంటి చిత్తశుద్ధి లేదనే విషయం వారి పాలనలోనే అర్థం అవుతుందని అన్నారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను పూర్తిగా దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారని దానిలో కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం-2020 పేరుతో విద్య కార్పొరేటికరణ, విద్య కేంద్రీకరణ, కాషాయికరణ చేయాలని చూస్తుందని, విద్యారంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం స్వాగతం పలుకుతోందని, పాలకులు ప్రపంచ బ్యాంక్ సలహాలపై ఆధారపడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం' అనే పద్ధతిలో విద్యావ్యాపారానికి పచ్చ జెండా ఊపయాని అన్నారు. రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, విద్యాశాఖ మంత్రిని కూడా నియమించలేని దుస్థితి ఏర్పడిందని




అన్నారు. రాష్ట్రంలో విద్యా సంవత్సరం ముగింపు దశకు వచ్చిన కూడా ఇంత వరకు విద్యా శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయలేదని, జూనియర్ కళాశాలలలో అమలు కానీ మధ్యాహ్న భోజన పథకమని, సమస్యల సుడిగుండంలో ప్రభుత్వ హాస్టళ్లు ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియాంబర్స్ మెంట్ 9,300 కోట్ల రూపాయలు బకాయిల విడుదల విషయంలో, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ విద్యార్థులకు బకాయిలు ఇంత వరకు చెల్లించకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు విడుదలపై ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి కూడా గ్యారంటీ లేకపోవడం విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు. ఈ తరుణంలో ఫిబ్రవరి 18, 19, 20 తేదీలలో నిజామాబాదు జిల్లా కేంద్రంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని, విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటాలకు దిశానిర్దేశం చేసే విధంగా ఈ మహాసభలు నిలవనున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై చర్చించి, పోరాటాలకు సన్నద్ధమవ్వడానికి, రాష్ట్రంలో పెరుగుతున్న ఫీజులు, పెండింగ్ స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు, నిరుద్యోగ సమస్య, హాస్టల్ సౌకర్యాల లోపాలు, ప్రభుత్వ విద్యాసంస్థల నిర్లక్ష్యం వంటి అంశాలపై మహాసభల్లో సమగ్ర చర్చ జరగనుందని, అదేవిధంగా విద్యను కార్పొరేట్ల చేతుల్లోకి అప్పగించే విధానాలకు వ్యతిరేకంగా బలమైన పోరాట కార్యాచరణను రూపొందించేందుకు, రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి ఎంపిక చేయబడిన 750 మంది విద్యార్థి ప్రతి నిధులు హాజరు కానున్నారని, మహాసభల విజయవంతానికి విద్యార్థి లోకం కృషి చేయాలని ఎన్ ఎ స్టాలిన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్ కుమార్, జిల్లా నాయకులు మేకల అభిరామ్, మాదరపు శ్రేయాస్, పోలబోయిన కార్తీక్, ఒగ్గు సాయికుమార్, ఇనుగాల రాజ్ కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం శివ పంచాయతన క్షేత్రం కుంటి భద్రయ్య గుడిలో

- వైభవంగా అన్న పూజా కార్యక్రమం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

29వ డివిజన్లోని పాపయ పేటలో ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం శివ పంచాయతన క్షేత్రం కుంటి భద్రయ్య గుడిలో శివరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం శ్రీ స్వామివారికి అన్న పూజా కార్యక్రమం ఆలయపూజారి కక్కిరేణి కృష్ణమూర్తి చేతుల మీదుగా జరిపించడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీరాముల సురేష్, దుబ్యాల కృష్ణ,సారయ్య, కమలాకర్, సనత్ కుమార్, ప్రశాంత్, గోపాల్, అన్న పూజా ప్రసాదాన్ని ఆనందమోహన్,, స్వామివారి అలంకరణ శ్రీరాముల సురేష్, ఆలయ పూజారి కక్కిరేణి కృష్ణమూర్తి నిర్వహించినట్లుగా తెలియజేయడం జరిగింది అనంతరం భక్తులందరికీ ప్రసాదాలకు విస్తరణ చేయడం జరిగింది ఇంతటితో శివరాత్రి ఉత్సవాలు ముగిశాయని కృష్ణమూర్తి తెలియజేశారు.



# జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ గ ములుగు ప్రశాంత్ ప్రమాణస్వీకారం

జమ్మికుంట: ఫిబ్రవరి 16, నీలగిరి వార్త

హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణ మున్సిపాలిటీలో ఖజ= అద్వర్యం లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించింది. మున్సిపల్ చైర్మన్గా ములుగు దిలీప్ , వైస్ చైర్మన్గా ముంతాజ్ అలీ మొహమ్మద్ (జావేద్) ఎన్నికయ్యారు. జమ్మికుంట పట్టణంలో ఎమ్మెల్యే ఖజ= మరియు పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో దీ=యా పార్టీ జెండాను ఎగురవేయడం జరిగింది. పాడి కౌశివరెడ్డి మా బి ఆర్ ఎస్ పార్టీ వచ్చినంక నుండి జమ్మికుంటలో సిసి రోడ్లు డ్రైనేజ్ కాలువలు వీధి దీపాలు ఎన్నో అభివృద్ధి పనులు చేసాము పాడి కసిరెడ్డి అన్నారు. కొత్తగా మున్సిపాలిటీ చైర్మన్గా దిలీప్ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని 30 వార్డులను అభివృద్ధి చేయుటకు కృషి చేస్తానని నాపై నమ్మకం ఉంచి మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు ఇచ్చినటువంటి ప్రజలకు అలాగే నా 23 వ వార్డు ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వారు తెలిపారు.




# పరకాల పట్టణ ప్రజల విశ్వాసమే మా బలం - సుపరిపాలనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- నూతనంగా ఎన్నుకోబడిన కౌన్సిల్ సభ్యులు పరకాల పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పరకాల నియోజకవర్గంలో ఎవరూ రౌడీయిజం గుండాయిజం చేసిన ఉక్కుపాదంతో అనగ తొక్కుతా.కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ సభలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో గెలుపొందిన సందర్భంగా కుంకుమేశ్వర ఆలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, పరకాల బస్టాండ్, పోచమ్మ తల్లి గుడి మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో మున్సిపల్ నూతన కార్యవర్గ సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసిన పట్టణ కార్యకర్తలు, పరిశీలకులు, ముఖ్యంగా పరకాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.పరకాల పట్టణ ప్రజలు ఒక విశ్వాసం నమ్మకంతో కాంగ్రెస్ పార్టీనీ ఆశీర్వదించారని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు ఒక సుపరిపాలన బాధ్యతగా కృషి చేస్తున్నాం.నూతనంగా ఎన్నుకోబడిన కౌన్సిల్ సభ్యులు పరకాల పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని



పిలుపునిచ్చారునీతి నిజాయితీతో ఎలాంటి అవినీతి లేకుండా పరకాల పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వలన పరకాల పట్టణం వెనుకబడిందని,2027 డిసెంబర్ వరకు డ్రైనేజీ వ్యవస్థను పూర్తి చేస్తాం.పరిశుభ్రమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్ సభ్యులు కృషి చేయాలన్నారు.రాజకీయాలకు అతీతంగా పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని, పరకాలలో మరో 30 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు.పరకాల నియోజకవర్గంలో ఎవరూ రౌడీయిజం గుండాయిజం చేసిన ఉక్కుపాదంతో అనగ తొక్కుతానని,ప్రజలు కోరుకునేది ప్రశాంతమైన వాతావరణమని ప్రజలు కోరుకునేది అభివృద్ధి అనిప్రజల సహకారంతో పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం అన్నారు.

# ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో బిగ్ ట్విస్ట్ ఎక్స్ అఫిషియో ఓట్లతో బీఆర్ఎస్కు పీఠం

పాటన్ చెరు/ నీలగిరి వార్త

ఇస్నాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికలో చివరి నిమిషంలో రాజకీయంగా అనూహ్య పరిణామాలు చోటుచేసుకుని బిగ్ ట్విస్ట్ నమోదైంది. మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు ఎక్స్ అఫిషియో ఓటు వేయడానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒకే కారులో రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఇక పార్టీల మధ్య క్రాస్ ఓటింగ్, కౌన్సిలర్ల మార్పిడి ఎన్నికకు మరింత ఉత్కంఠను తెచ్చింది. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ క్యాంప్లో చేరిన 1వ వార్డు కౌన్సిలర్ మమత, కాంగ్రెస్ నుంచి గెలిచి బీఆర్ఎస్ గూటికి చేరిన 8వ వార్డు కౌన్సిలర్ పట్లోల మాధవి నరేందర్ రెడ్డి కీలకంగా మారారు. అలాగే స్వతంత్రులుగా గెలిచిన ముగ్గురు కౌన్సిలర్లు కాంగ్రెస్ కండువా కప్పుకోగా, ఓ స్వతంత్ర కౌన్సిలర్ బీఆర్ఎస్లో చేరారు.ఈ పరిణామాలతో బీఆర్ఎస్ బలం 14కి, కాంగ్రెస్ బలం 12కి చేరింది. ఎక్స్ అఫిషియో ఓట్లు నిర్ణాయకంగా మారగా, చివరకు బీఆర్ఎస్ ఆధిక్యం సాధించి ఇస్నాపూర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను ఎట్టకేలకు బీఆర్ఎస్ దక్కించుకుంది. చైర్మన్గా మొటె సుమలత, వైస్ చైర్మన్గా పట్లోల మాధవి నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. మొత్తంగా చివరి నిమిషం రాజకీయ కదలికలు, ఎక్స్ అఫిషియో ఓట్ల ప్రభావంతో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్గా మారింది.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# పోలీస్ నిర్బంధంలో క్యాతనపల్లి

## మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన గ్యార అఖిల

**నీలగిరివార్త కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

కామారెడ్డి మున్సిపాలిటీ 32వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన గ్యార అఖిల తన విజయానికి కారకులైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు.సమిష్టి కృషితోనే విజయం సాధ్యంఈ గెలుపు తన ఒక్కరిది కాదని, అహర్నిశలు శ్రమించిన వార్డు సభ్యులది, మిత్రులది మరియు శ్రేయోభిలాషులదని అఖిల కొనియాడారు.-వార్డు సభ్యులకు: ప్రతి గడపకూ వెళ్లి తన తరపున ప్రచారం చేసిన సభ్యుల కష్టానికి ఈ గెలుపు నిదర్శనమని అన్నారు.- మిత్రులు & శ్రేయోభిలాషులకు: అండగా నిలిచి, నైతిక బలాన్ని అందించిన మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.- ప్రజలకు: వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రథమ ప్రాధాన్యత అని హామీ ఇచ్చారు."నా గెలుపు కోసం సహకరించిన ప్రతి కార్యకర్తకు, మిత్రునికి, మరియు ఆశీర్వదించిన వార్డు ప్రజలకు ధన్యవాదాలు. రాబోయే రోజుల్లో 32వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాను."- గ్యార అఖిల, 32వ వార్డు కౌన్సిలర్వార్డులోని ప్రతి గల్లీలో ఉన్న సమస్యలను స్వయంగా తెలుసుకుని, పరిష్కరించే దిశగా అడుగులు వేస్తానని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



## బాన్సువాడ పట్టణంలో చైర్మన్ ఆసుల విజయ బాలరాజు వైస్ చైర్మన్ రేష్మ బేగం ప్రమాణ స్వీకారం చేశారు

**బాన్సువాడ ,ఫిబ్రవరి 16, నీలగిరి వార్త ప్రతినిధి.**

బాన్సువాడ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికై పదవీ బాధ్యతలు స్వీకరించిన కాసుల విజయ బాలరాజు , వైస్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన రేష్మా బేగం ఏజాజ్ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి , ముందుగా నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించిన అధికారులు. మున్సిపల్ చైర్ పర్సన్ స్థానానికి 5 వ వార్డు కౌన్సిలర్ కాసుల విజయ బాలరాజు ఏకైక నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించిన అధికారులు. అనంతరం వైస్ చైర్ పర్సన్ గా 18 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి రేష్మా బేగం ఏజాజ్ , కూడా ఏకైక నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించిన అధికారులు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గారికి, వైస్ చైర్ పర్సన్ గారికి మరియు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపిన పోచారం భాస్కర్ రెడ్డి , ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో గెలిచిన మున్సిపల్ బిజెపి కౌన్సిలర్లను ఘనంగా సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో గెలిచిన మున్సిపల్ బిజెపి కౌన్సిలర్లను ఘనంగా సన్మానించిన రాపెల్లి శ్రీధర్ ప్రతాప రామకృష్ణ ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ బీజేపీపై నమ్మకం నుంచి వేములవాడ పట్టణ ప్రజలు ప్రధాన ప్రతిపక్షంగా తీర్పునీయడం స్వాగతిస్తున్నామని మున్సిపల్ సమస్యలపై కొట్లాడుతూ ప్రజలకు అన్ని రకాల అండగా ఉంటు పతకాలు అందేలా చేస్తామని అన్నారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిపిస్తే వారు మళ్లీ కాంగ్రెస్ పార్టీకి మద్దతి ఇచ్చి ఓట్లు వేసిన ప్రజల మనోభావాలను దెబ్బతీయడం ప్రజలు గమనిస్తున్నారని అలాగే ఒక పార్టీ నుంచి గెలిచిన వ్యక్తి గెలిచిన గంటల లోపే పార్టీ మారడం ఆ గెలిపించిన వార్డ్ ప్రజల గౌరవాలను దెబ్బతీస్తూ పార్టీ మారి అప్రజా స్వామికంగా పదవులు పొందడం ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే మీకు ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్లు కుమ్మరి శంకర్ , కొండల్లేపు ముత్యం రేగుల రేణుక బోనాల సాగరికశివ మామిండ్ల అమర్శలక్ష్మీరాజం వంగల శీను మైలారం శ్రీనివాస్ నాయకులు రేగుల మల్లికార్జున్ సశీటీ మహేష్ రేగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.















**- ఆపరేషన్ ఆకర్ష్ కోసం పదవి ప్రమాణం వాయిదా.**

**- అడుగుఅడుగున అడ్డంకులు ఎదుర్కున్న బాల్క..**

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం ఉదయం జరగాల్సిన నూతన కౌన్సిలర్ల పదవి ప్రమాణం, చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ పదవి ఎన్నిక వాయిదా పడింది. 22 కౌన్సిలర్ల స్థానాలకు జరిగిన ఎన్నికల్లో భారత్ రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ తనదైన శైలిలో పాచికలు వేసి అధికార కాంగ్రెస్ పార్టీ నేతల ప్రణాళికలను తారుమారు చేశారు. కొన్ని రోజుల క్రితం వరకు అధికార కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షంగా ఉన్న కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు ఆత్మగౌరవం లడాయి కోసం హస్తంతో ఇక దోస్తీ చాలు అంటూ గులాబీతో పొత్తు పెట్టుకోవడం కనిపిస్తుంది. బి.ఆర్.ఎస్, కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా బాల్క సుమన్ తన తల తాకట్టు పెట్టీ అభ్యర్థుల ఆర్థిక భారం సంపూర్ణంగా భరించారు. ఆగ్రహం, ఆవేశం, ఎవరినైనా లెక్క చెయ్యని నడవడికకు మొన్నటి దాకా ప్రతికగా ఉండే బాల్క ఈ సారి ప్రజల ముందు నిలిచి నేను ఏ తప్పు చేశాను అమ్మ, అక్క అంటూ నన్ను ఎందుకు ఆధారించలేదని అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన తిరు అందరికి వివరించి గులాబీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను వేడుకోవడం జరిగింది. 22 కౌన్సిలర్ల స్థానాలకు బి.ఆర్.ఎస్ 10 పొత్తులో సీపీఐ 4 గెలుచుకొని సోమవారం ఉదయం బాల్క సుమన్, కమ్యూనిస్ట్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పదవి ప్రమాణం చేయాల్సిన సమయంలో చివరి దశలో ఒట్టు ఒట్టుగా వాయిదా పడింది. క్యాతనపల్లి లోని బాల్క సుమన్ గృహం నుండి బయలుదేరిన మంది మార్బలన్ని పోలీసులు రెండుమార్లు ఆంక్షల పేరిట నిలిపివేయడంతో ఇరు పార్టీల నాయకులు పోలీసుల నడుమ వాగ్వాదం చోటుచేసుకుంది. మరోవైపు కార్యాలయం ఎదుట సామియానాల కిందకు చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యాలయం లోనికి వెళ్ళే ప్రయత్నం చేయడం, అక్కడే ముఖద్వారం వద్ద ఉన్న సిపిఐ, బిఆర్ఎస్ నాయకులను పోలీసులు నివారించారు. ఈ ఘటనలతో అల్లర్లు జరిగే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అవసరమైతే లాఠీ ఛార్జ్ చేసేందుకు అత్యవసరమైన సరంజామాతో పోలీసులు ఉండగా నిర్ణీత గడువు ముగిసింది అంటూ కౌన్సిలర్ల ప్రమాణం మంగళవారం ఉదయం ఉంటుందని తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ ప్రకటన చేశారు.

**ఆపరేషన్ ఆకర్ష్ కోసం పదవి ప్రమాణం వాయిదా..**

ప్రజాస్వామ్యానికి పరాకాష్టగా కాంగ్రెస్ పార్టీ పరిపాలన మారిందని బాల్క సుమన్ స్పష్టం చేశారు. బాల్క సుమన్ గృహంలో మధ్యాహ్నం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గెలుపొందిన కౌన్సిలర్లతో నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కలవేణి శంకర్, మేడిపల్లి సంపత్, రాజా రమేష్ పాల్గొన్నారు. సుమన్ మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతినిధుల పై మంత్రి వివేక్ ఆపరేషన్ ఆకర్ష్ పథకం అమలు చేయడం, అడుగడుగునా అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడం అని ఇది రాజ్యాంగ విరుద్ధం అని అన్నారు. తమ అభ్యర్థుల గెలుపు ప్రకటన వచ్చిన సమయం నుండి ప్రతిక్షణం అధికార బలం ప్రదర్శిస్తు తమ అభ్యర్థులను లోబర్చుకునే ప్రయత్నలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని పోలీసులు అతి ఉత్సాహం ప్రదర్శించడం మంచిది కాదని అన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి కొంతకాలం క్రితం వరకు సౌమ్యుడు అని అనేక సందర్భాల్లో ఇరువురు కలిసినట్లు రాగద్వేషాలు లేకుండా అందరితో కలిసిపోయి వ్యక్తి అని అన్నారు. కింది స్థాయిలో కొందరి తప్పుడు సలహాలతో మంత్రి తప్పులు చేస్తున్నారు అని అందుకు మూల్యం మంత్రి చెల్లించుకుంటారని అన్నారు. మంగళవారం ఉదయం గులాబీ పార్టీ రాష్ట్ర నాయకత్వం, కమ్యూనిస్టు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రమాణం చేయడం జరుగుతుందని తెలిపారు.

## వేములవాడ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక బిఆర్ఎస్ పార్టీ బహిష్కరణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పురపాలక సంఘం ఎన్నికల్లో అప్రజా స్వామికంగా వ్యవహరించి బిఆర్ఎస్ పార్టీ బీఫామ్ మీద గెలిచిన అభ్యర్థి నరాల శేఖర్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడాన్ని నిరసిస్తూ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికను బహిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ లు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాదవి రాజు ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డి వెంగల అనిత శ్రీకాంత్ వాసాల లావణ్య శ్రీనివాస్ లు బహిష్కరించి ఎన్నిక నుండి బయటకు వచ్చారు.



## బీబీపేట్ లో రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా రవాణా అధికారి (జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, మహాత్మ జ్యోతిబా పులే రెసిడెన్షియల్ కళాశాల లో రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణపై సోమవారం విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ గోవింద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్లు ఎండి. ఇర్షద్ ఆలీ, కె. ఉదయ్ కుమార్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. ఎండి. ఇర్షద్ అలీ రాహ్ వీర్ స్కీమ్ మరియు గుడ్ సమారిటన్ చట్టం గురించి తెలిపారు. అలాగే యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులకు రోడ్డు భద్రత నియమావళిపై కరపత్రాలు పంపిణీ చేశారు.



## పారిశుధ్య పనులు పక్కాగా పూర్తి చేయించాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- వేములవాడ శివార్చన స్టేజీ, ఇతర ప్రాంతాల్లో పరిశీలన**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ పట్టణంతోపాటు జాతర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు పక్కాగా పూర్తి చేయించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడలోని శివార్చన స్టేజీ, ఇతర పరిసర ప్రాంతాల్లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో చెత్తాచెదారం నిలువ ఉండకుండా.ఎప్పటికప్పుడు తరలించాలని సూచించారు. చెత్త తరలించే ట్రాక్టర్, సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, నీటిని సరఫరా చేయాలని సూచించారు.

**కమాండ్ కంట్రోల్ రూంలో పరిశీలన**

భీమేశ్వర సదన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. శ్రీ భీమేశ్వరస్వామి, బద్ది పోచమ్మ, ప్రసాదం కౌంటర్లు ఇతర ప్రదేశాల్లో భక్తుల రద్దీని పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.పరిశీలనలో డీఆర్డీఓ గీత, మిషన్ భగీరథ ఈఈ అన్వర్, తహసీల్దార్ జయంత్ కుమార్, ఎల్డీఎం మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.



## సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా జిందం కళా చక్రపాణి వైస్ చైర్మన్‌గా దార్ల సందీప్ ఎన్నిక

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల మున్సిపాలిటీలో కొత్త పాలకవర్గం ఏర్పాటైంది. సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా జిందం కళా చక్రపాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే వైస్ చైర్మన్‌గా దార్ల సందీప్ బాధ్యతలు స్వీకరించారు.మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కౌన్సిలర్ల సమక్షంలో ఎన్నిక ప్రక్రియ పూర్తయింది. కొత్తగా ఎన్నికైన చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని, పట్టణంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.





# పటాన్‌చెరు 5 మున్సిపాలిటీల విజయాన్ని కేసీఆర్ బర్త్‌డే గిఫ్ట్‌గా.. ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆదర్శ్ రెడ్డి

**పటాన్ చెరు/ నీలగిరి వార్త:**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని 5 మున్సిపాలిటీల గెలుపును బీఆర్ఎస్ కేసీఆర్‌కు బర్త్‌డే గిఫ్ట్‌గా ఇస్తామని నాయకులు ప్రకటించారు. పాత్రికేయుల సమావేశంలో విజయ ఆనందం ఆర్‌సీ పురంలో పటాన్‌చెరు బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం జరిగింది. మాజీ ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, గోసుల శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, పట్నం మాణిక్యం, బాలు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ కుట్రలు విఫలమని విమర్శ**

ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి ఏమీ నెరవేర్చలేదు. అధికార దుర్వినియోగం, కౌన్సిలర్ల కిడ్నాప్‌లు ప్రజాస్వామ్యానికి విరుద్ధం. అభివృద్ధి పోరులో బీఆర్ఎస్ విజయం సాధించింది" అన్నారు.

**హరీశ్ రావు మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు**

ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు మార్గదర్శకత్వానికి, ఎర్రోళ్ల శ్రీనివాస్ నాయకత్వానికి ధన్య వాదాలు చెప్పారు. ఇస్నాపూర్ విజయం ప్రత్యేకమని, అహర్నిశలు కృషి చేసిన, ఇన్‌చార్జ్‌లు -కార్యకర్తలకు అభినందించారు. మున్సిపాలిటీల ఇన్‌చార్జ్‌లు :ఇంద్రేశం: గోసుల శ్రీనివాస్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్. గుమ్మడిదల: పట్నం మాణిక్యం, గోవర్ధన్ రెడ్డి, తోంట అంజయ్య యాదవ్.గడ్డపోతారం: శంభిపూర్ రాజు, బాలు రెడ్డి, కాటా రాజు.ఇస్నాపూర్: ఎర్రోళ్ల శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, సోమి రెడ్డి తదితరులు.జిన్నారం: పాల సాయిరాం, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి మొదలైనవారు.ఆదర్శ్ రెడ్డి కార్యకర్తలకు, మీడియాకు ధన్యవాదాలు తెలిపారు.





# అంగరంగ వైభవంగా జరిగిన దివ్య కళ్యాణం

బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో శ్రీ శివపార్వతుల దివ్య కళ్యాణ మహోత్సవం

అంగరంగ వైభవంగా జరిగిన దివ్య కళ్యాణం

**అమీన్పూర్ / నీలగిరి వార్త:**

బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ శివపార్వతుల దివ్య కళ్యాణ మహోత్సవం భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. వేదమంత్రాల నడుమ ఈ పవిత్ర కార్యక్రమం భక్తుల హృదయాలను ముందుకు నడిపింది.

**శాస్త్రోక్తంగా నిర్వహణ**

ప్రధానార్చకులు ప్రహ్లాద్ శర్మ వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా కళ్యాణాన్ని నిర్వహించారు. ఆలయ ఈవో శశిధర్ గుప్తా తో కలిసి ఈ దైవిక కార్యక్రమంలో చైర్మన్ సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ అనుభవం చాలా ఆనందకరంగా ఉందని చైర్మన్ తెలిపారు.

**భక్తుల ఉత్సాహం, ధన్యవాదాలు**

పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దివ్య కళ్యాణాన్ని ఆనందంగా తిలకించారు. ప్రతి భక్తునికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన చైర్మన్, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరారు. చైర్మన్ సుధాకర్ యాదవ్.







# చిన్న పత్రికలపై చిన్న చూపు తగదు!!

- ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వాలి.
- టీడబ్ల్యూజేఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు అంబటి స్వామి డిమాండ్.
- నేడే నఛలో సమాచార భవన్"కు పిలుపు.

**నీలగిరి వార్త:వనపర్తి జిల్లా ప్రతినిధి**

కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్‌జీఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు ఎంప్యానల్‌మెంట్ తో సంబంధం లేకుండా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17వ తేదీన "ఛలో సమాచార భవన్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వనపర్తి జిల్లా అధ్యక్షులు అంబటి స్వామి తెలిపారు. ఈ నెల 17న 11 గంటలకు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార పౌరసంబధాల కమిషనర్ కార్యాలయం(సమాచారభవన్) ఎదుట జరిగే జర్నలిస్టుల నిరసన కార్యక్రమంలో వివిధ పత్రికల నిర్వహకులు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు, ఛానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్దతిని తుంగలో తొక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న, మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్ల యినా అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారన్నా రు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ...కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్‌లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని ఆయన



డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణిం చేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# మున్నూరు కాపు ఆడబిడ్డ ను వరించిన మున్సిపల్ చైర్ పర్సన్ పదవి

**జగిత్యాల టౌన్ ఫిబ్రవరి 16: నీలగిరి వార్త:**

జగిత్యాల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ గా మున్నూరుకాపు రైతు బిడ్డ సమిండ్ల వాణి శ్రీనివాస్ గారి ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారికి,జిల్లా పార్టీ అధ్యక్షులు గాజెంగి నందయ్య గారికి పార్టీ కార్యాలయంలో కలిసి శాలువాతో వారిని సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మున్నూరు కాపు నాయకులు... ఈ కార్యక్రమంలో నాయకులు వోడ్నాల రాజశేఖర్, బండారి రాజ్ కుమార్, దీటి అంజయ్య పటేల్, చిక్కుల భూమయ్య, చిట్ల రవీందర్, గంగిలి కృష్ణ నంద రెడ్డి, జంగిలి రవి,బైరం హరి కిరణ్,తీగల వెంకన్న, తీగల శ్రీనివాస్,సమీండ్ల రాజేష్, ముసిపట్ల రవి, నీరటి గంగారెడ్డి, కొలగాని మహేందర్,సమీండ్ల చిరంజీవి, న్యాలం రవీందర్, ముసిపట్ల రాజేందర్, వంగల రమేష్, ముస్కె శీను, చుక్క సతీష్, దిండిగాల శ్రీనివాస్ ఎర్రం చందు, క్యాస రఘునందన్ రెడ్డి,జంగిలి శశి,కడారి రాజేందర్, న్యాలం గంగాధర్, జంగిలి మల్లేష్, సిరిపురం రాజేశం, జంగిలి కరుణాకర్,మరియు మున్నూరు కాపు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ వార్షిక పరీక్షలపై జిల్లా డిఐఈఓ డాక్టర్ శ్రీధర్ సుమన్ తో ముఖాముఖి

**వరంగల్/నెక్కొండ 16 ఫిబ్రవరి**

**నీలగిరి వార్త:**

ప్రజాసాక్షి ప్రతినిధి: ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు? విద్యాధికారి: ఇంటర్ పరీక్ష ల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 26 పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అన్ని పరీక్షా కేంద్రాల్లో డ్యూయల్ డెస్కులు, నీటి వసతి, ఫ్యాన్లు, సరైన వెలుతురు, వాల్ క్లాక్ లు, సెల్ ఫోన్ల రక్షణకు ట్రంకు బాక్సు తదితర అన్ని ఏర్పాట్లు చేసాము. జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో పోలీస్, విద్య, వైద్యం, ఆర్టీసీ, పోస్టల్, విద్యుత్, కమ్యూనికేషన్ తదితర అన్ని విభాగాల సహకారంతో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి అన్ని కేంద్రాల నిర్వాహకులకు తగు ఆదేశాలిచ్చాము. ప్రశ్నాపత్రాల తరలింపు, సమాధాన పత్రాల పంపిణీ, సిబ్బంది నియామకం తదితర అన్ని ఏర్పాట్లు ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు పూర్తి చేయనున్నాము.పజాసాక్షి ప్రతినిధి: పరీక్ష కేంద్రాల్లో సమస్యలు ఉంటే విద్యార్థులు, తల్లిదండ్రులు ఎవరిని సంప్రదించాలి? విద్యాధికారి: పరీక్షా కేంద్రాల్లో సమస్యలుంటే సంబంధిత ఛీఫ్ సూపరిండెంట్ ను సంప్రదించాలి. కేంద్రంలో పరిష్కారం కానట్లయితే జిల్లాలో కంట్రోల్ రూం నంబర్ల ద్వారా తల్లిదండ్రులు తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చు. (ఇంటర్ పరీక్షల సహాయ సంఖ్యలు : 9966888118, 8977081640). విద్యార్థుల మానసిక సమస్యలను టెలీ మానస్ టోల్ ఫ్రీ సంఖ్య 14416 ను సైతం సంప్రదించి పరిష్కరించుకోవచ్చు.ప్రజాసాక్షి ప్రతినిధి: మాస్ కాపీయింగ్ కు అరికట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? విద్యాధికారి: పరీక్షల్లో మాస్ కాపీయింగ్ నిరోధించడానికి ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు ఇద్దరు డీఈసీ మెంబర్లు, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, 4 గురు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలుగా పర్యవేక్షణ చేయనున్నాము. ఇంటర్ బోర్డులోని కమాండ్ కంట్రోల్ రూము ద్వారా నిరంతరం పరిశీలిస్తూ పరీక్షల్లో ఎటువంటి అక్రమాలకు పాల్పడినా వెంటనే విధుల నుండి తొలగిస్తున్నాము. ప్రశ్నా పత్రం పై క్యూ ఆర్ కోడ్ ఉంటున్నందున ప్రశాపత్రం ఏ సెంటర్ కు సంబంధించినదో తెలుసుకోవడం సుళువు అవుతుంది. పరీక్షల వేళల్లో జీరాక్స్ కేంద్రాలు మూసివేయడానికి తగు ఆదేశాలు పోలీస్ శాఖ వారికి అప్పగించాము.ప్రజాసాక్షి ప్రతినిధి: జిల్లాలో మెరుగైన ఫలితాలకు ఎలా ముందుకు వెళుతున్నారు? విద్యాధికారి: జిల్లాలో మెరుగైన ఫలితాలు సాధించడానికి ఇంటర్ బోర్డు రూపొందించిన అకాడమిక్ ప్రణాళికను అమలు పర్చాము. అన్ని కళాశాలల్లో సకాలంలో సిలబస్ పూర్తయింది. 4 యూనిట్ టెస్టులు, అర్ధవార్షిక, పూర్వ వార్షిక పరీక్షలు సైతం నిర్వహించాము. అన్ని కళాశాలల్లో నూతన టెక్నాలజీతో కూడిన డిజిటల్ ప్లాట్ ఫాం లు ఏర్పాటు చేసాము. ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ వంటి ఆన్ లైన్ తరగతులు అన్ని కళాశాలల్లో నిర్వహించాం. గత సంవత్సరం కంటే మంచి ఫలితాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం. ప్రజాసాక్షి ప్రతినిధి: కొన్ని ప్రైవేటు కళాశాలలో ఫీజు చెల్లించకుంటే హాల్టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నాయి? దీనిపై మీ అభిప్రాయం విద్యాధికారి: ప్రైవేటు కళాశాలలో ఫీజు చెల్లించకుంటే, హాల్టికెట్లు ఇవ్వకుంటే విద్యార్థులు ఎటువంటి ఇబ్బంది పడనక్కర్లేదు. విద్యార్థులు ఇంటర్ బోర్డు వెబ్ సైట్ నుండి తమ వివరాలు నమోదు చేసుకొని హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థులు తమ వివరాలు చెక్ చేసుకోవడానికి ప్రివ్యూ హాల్ టికెట్ సైతం ఇప్పటికే అందుబాటులో ఉంచడం జరిగింది.ప్రజాసాక్షి ప్రతినిధి: ఆన్లైన్ హాల్ టికెట్లు పరీక్ష కేంద్రాల్లో అనుమతిస్తారా? విద్యాధికారి: ఇంటర్ బోర్డు చే జారీ చేయబడిన హాల్ టికెట్ ను తప్పనిసరిగా అందరు ఛీఫ్ సూపరిండెంట్లు అనుమతిస్తారు. ప్రజాసాక్షి ప్రతినిధి: పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి భద్రత చర్యలు తీసుకుంటున్నారు?విద్యాధికారి: ప్రతీ పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పటిష్టమైన బధ్రత చర్యలు తీసుకుంటున్నాము. 26 పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు, ప్రవేశ ద్వారం, ఛీఫ్




సూపరింటెండ్ గది, కార్యాలయం, కారిడార్లలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసాం. అన్ని సీసీ కెమెరాలు బోర్డులోని కమాండ్ కంట్రోల్ రూం తో అనుసంధానమై ఉన్నాయి. పరీక్షా కేంద్రానికి ప్రశ్నా పత్రాల తరలింపు మరియు బందోబస్తునకు జిల్లా పోలీస్ కమీషనర్ సహకారం తీసుకొంటాం. అన్ని పరీక్షా కేంద్రాల్లో ఒక ఆడ, ఒక మగ పోలీస్ బందోబస్తు కొరకు తగు ఏర్పాట్లు చేస్తున్నాము. ప్రజాసాక్షి ప్రతినిధి: చివరగా విద్యార్థులకు మీరిచ్చే సలహాలు సూచనలు, ఏమిటి?విద్యాధికారి:విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావడం మరియు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలి. విద్యార్థుల హాల్ టికెట్లలో పరీక్షా కేంద్రం అడ్రస్ స్పష్టంగా ముద్రించడమే కాకుండా పరీక్షా కేంద్రం అడ్రస్ గూగుల్ మ్యాప్ క్యూఆర్ కోడ్ సైతం ముద్రించనున్నాము. దీంతో ప్రతీ విద్యార్థి కేంద్రాన్ని వెతకడంలో సహాయం చేసినట్లవుతుంది.

# బయ్యారం వ్యవసాయ విస్తరణ అధికారిగా రెడ్యా నియామకం

**బయ్యారం, నీలగిరి వార్త: ఫిబ్రవరి 16.**

బయ్యారం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా బి.రెడ్యా ని నియమించినట్లు మండల వ్యవసాయ అధికారి కే.రాజు ఒక ప్రకటనలో తెలిపారు.ఇక నుంచి బయ్యారం క్లస్టర్ రైతులకు సేవలు అందించనున్నట్లు తెలిపారు.బయ్యారం రైతు సోదరులు వ్యవసాయానికి సంబంధించిన సేవల కోసం ఏఈఓ రెడ్యా ని సంప్రదించాలన్నారు. సంప్రదిం చవలసిన ఫోన్ నెంబర్ 8977768200 ఈ ఫోన్ నంబరుకు కాల్ చేసి వ్యవసాయ సేవలు పొందాలన్నారు.



# సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు ప్రజల అవసరాలు దృష్టిలో ఉంచుకుని అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ రూ. 15 లక్షల నిధులతో మంజూరైన సి సి రోడ్డు కి సోమవారం కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రవాణా మౌలిక సదుపాయాల కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగర్జున వైస్ ఎంపీపీ వీరమల్ల నారాయణ కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు బిజెపి మండల అధ్యక్షురాలు దేగల సునీత ఏఎంసీ డైరెక్టర్లు జొన్న బాలకృష్ణ కొప్పాకు విజయకుమార్ , గంగుమల్ల స్వామి, నాయకులు చౌటుపల్లి శివ పెరుగు పోతురాజు , పెరుగు శివ మాడిచర్ల నాగరాజు వాసిరెడ్డి వెంకటేష్ పూటి జగదీష్ చౌటుపల్లి వీర్రాజు నాగేంద్ర రాంబాబు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాలకు న్యాయం చేసేలా ఏపీ బడ్జెట్ ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు: ఏపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను ప్రజా సంక్షేమ బడ్జెట్ గా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అభి వర్ణించారు.కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా.. రూ. 3,32,205 కోట్లతో కూటమి ప్రభుత్వం బడ్జెట్ ను రూపొందించిందని

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ భవిష్యత్కు ఒక బ్లూ ప్రింట్లా బడ్జెట్ ఉంది. ఇది గణాంకాల పుస్తకం కాదు. కోట్లాదిమంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే విజన్ డాక్యుమెంట్ – మాటల కోసం కాకుండా ప్రగతి కోసం ఏర్పాటు చేసిన బడ్జెట్ ఇది అన్నారు.

రాష్ట్ర భవిష్యత్కు స్పష్టమైన దశను, దిశను చూపే విధంగా బడ్జెట్ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.

ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు వచ్చేలా ఈ బడ్జెట్ ఉంది బడుగు బలహీన వర్గాల అభివృద్దే లక్ష్యంగా వ్యవసాయం, పారిశ్రామిక, సాగునీటి, విద్య, వైద్యం, టూరిజం, పంచాయతీరాజ్, మహిళా సంక్షేమం రంగాలను బలోపేతం చేసే విధంగా ఈ బడ్జెట్ను ప్రవేశపెట్టడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రాధాన్యత ఇచ్చింది. అన్ని వర్గాల సమగ్రాభివృద్దే లక్ష్యంగా రూ.3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి ని, ఆర్థిక శాఖామంత్రి ని అభినంది స్తున్నాం.రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ఎన్నడూలేని విధంగా మూలధన వ్యయానికి రూ.53,915 కోట్లు కేటాయిం చడం అభినందనీయం. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి అద్దం పడుతుంది

గత ఏడాది బడ్జెట్లో రూ.300 కేటాయించి మామిడి, ఉల్లి, కోకో, పొగాకు రైతులకు కేటాయింపులకు మించి రూ.1200 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి కింద ఆదుకోవడం జరిగింది. ఈ ఏడాది కూడా



రూ.500 కోట్లు కేటాయించి రైతులకు అండగా నిలబడడం జరిగింది.గత ప్రభుత్వం అయిదేళ్లలో ధరల స్థిరీకరణకు ఖర్చు చేసింది రూ.880 కోట్లు మాత్రమే. సాగునీటి ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది.ఈ ఏడాది బడ్జెట్లో రూ.18,224 కోట్లు కేటాయించడం జరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే రూ.4 వేల కోట్లు అధికంగా కేటాయించడం జరిగింది. పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. గత ఏడాది బడ్జెట్లో రూ.2 వేల కోట్లు కేటాయిస్తే ఈ ఏడాది రూ.6,357 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి , కంఠమణి రామకృష్ణ అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామ కృష్ణ , మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపని చిన్ని , కొవ్వూరు పట్టణ టిడిపి అధ్యక్షులు అర్జిల్లి రామకృష్ణ , కాపవరం సొసైటీ అధ్యక్షులు, సుంకర సత్తిబాబు మేకల శీను పెనుమాక జయరాజు , మద్దిపాటి రాఘవులు , కాకర్ల శ్రీను , వరిగేటి కాంతరాజు కొక్కిరిపాటి వెంకటేష్ , సోమలక్ష్మి గారు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నేడు మానవత సేవా స్వచ్ఛంద సంస్థ ఉచిత మెగామెడికల్ క్యాంపు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మానవత సేవ సంస్థ తాళ్లపూడి శాఖ అద్వర్యం లో మంగళ వారం అన్నదేవ రపేట గ్రామం లో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్ తెలిపారు. ఈ క్యాంప్ లో వివిధ రోగాలకు వైద్య పరీక్షలు చేసి మందులు కూడా అందిస్తారని, ఉచిత వైధ్య శిభిరాన్ని ప్రజలు వినియోగించు కోవాలని ఆయన కోరారు. ఈ క్యాంప్ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు జరుగుతుందని అన్నారు.



# గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) మరియు తెలుగుదేశం పార్టీ కేడర్ సమావేశం నిర్వహించడం జరిగింది. నియోజకవర్గ లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, 12 వినతిపత్రాలను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకి అందజేశారు. పెన్షన్లు కొరకు ట్రై మోటర్ సైకిల్ ఇప్పించాలని రెవెన్యూ కు మరియు పలు సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి వచ్చిన సమస్యను వాటిని తక్షణమే పరిష్కరించేందుకు ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ లో మాట్లాడి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ మెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారా యచౌదరి కంఠమణి రామకృష్ణ అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామ కృష్ణ , మాజీ మున్సిపల్ చైర్మన్ సురపని చిన్ని ,



కొవ్వూరు పట్టణ టిడిపి అధ్యక్షులు అర్జీల్లీ రామకృష్ణ కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు మేకల శీను పెనుమాక జయరాజు మద్దిపాటి రాఘవులు కాకర్ల శీను వరికేటి కాంతారాజు కొక్కిరిపాటి వెంకటేష్ సోమలక్ష్మి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# స్నేహితుని ఆరోగ్యంకోసం ఆర్థిక సాయం చేసినస్నేహితులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి పెదవేగి గురుకుల కళాశాల లో చదువుకున్న మిత్రులలో ఒకరైన మనెల్లి రాంబాబు సంవత్సరం కాలంగా పెరాలసిస్ తో బాధపడుతూన్న నేపధ్యం లో సేవా కార్యక్రమాల్లో ముందుండే జోడాల పిలుపు తో స్నేహితుడు రాంబాబుకు బ్యాచ్ స్నేహితులు 35 వేలు రూపాయలు మరియు 2 నెలలకు సరిపడా ఇంటి సరుకులు అంద చేశారు. తమ బ్యాచ్ లో వేరు వేరు గ్రామాలలో పట్టణాలలో స్థిరపడిన అందరూ స్పందించి ఆపన్న హస్తం అందించారు. రాము, శ్రీనివాస్, ప్రభాకర్, రాంబాబు, రమేష్, ప్రసాద్ ప్రభాకర్, భద్రం మాట్లాడుతూ స్నేహం అంటే కబుర్లే కాదు కష్టం వస్తె ముందు నిలబడటం జరుగుతుంది అని జోడాల స్నేహితులు అన్నారు.



# వీఆర్వోలు వీఆర్ఏల ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి నిరసన

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి ఏపీ జేఏసీ అమరావతి పిలుపు మేరకు తాళ్లపూడి మండలం గ్రామ రెవెన్యూ అధికారులు మరియు వీఆర్ఏలు గ్రామ సర్వేయర్లులు నల్ల బ్యాడ్జీలతో తాళ్లపూడి ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేశారు సమయపాలన మరియు పని ఒత్తిడి ప్రయారిటీ లేని పనులు వన్ బై వన్ కాకుండా రకరకాల పనులు టైం సంబంధం లేకుండా పై అధికారులు వి.ఆర్.ఓ లను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని పేర్కొంటూ సోమవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న అన్ని తాసిల్దార్ కార్యాలయాల వద్ద మధ్యాహ్నం లంచ్ సమయంలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారని అన్నారు. ఇదే విషయం పై గతంలో సీసీఎల్ కు, ప్రభుత్వానికి వినతి పత్రం ఇచ్చామని, దానిపై ఏ విధమైన చర్య తీసుకోని కారణం గా, ఫిబ్రవరి 19 వరకు ప్రతిరోజు మధ్యాహ్నం నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయి అని తెలియ చేశారు. ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే వర్క్ టు రూల్ అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.



# ఘనంగా రచ్చమర్రి గ్రామంలో శివరాత్రి వేడుకలు

**మంత్రాలయం, ఫిబ్రవరి 16 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల పరిధిలో గల రచ్చమర్రి గ్రామంలో మహా శివరాత్రి వేడుకలు సందర్భంగా శ్రీ తిమ్మావదూత స్వాములువారి 53వ రథోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, ఆచారి మల్లయ్య.కె.నరసింహులు ఆధ్వర్యంలో కార్యక్రమాలు వైభవంగా జరిగాయిఈ సందర్భంగా ఆలయ పూజారి స్వామి వారికి జలాభిషేకం, నిర్వహించి మంగళహారతులు ఇచ్చారు. ఆనవాయితీగా గ్రామంలోని ఆచారి వీరేష్ ఇంటి దగ్గర నుంచి పూర్ణ కుంభంతో మఠానికి చేరుకుని దీప నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారిని రథంపై ఆసీనులుగా చేసి అశేష జనవాహిని మధ్య మేళతాళాలతో గ్రామ పూర వీధుల్లో ఊరేగింపుగా నిర్వహించారు ఈ వేడుకల్లో టీడీపీ నేతలు పాయల శివ, హుస్సేని,కడతట్ల తిమ్మప్ప, పాయల వీరేష్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిఐ రామంజులు ఆధ్వర్యంలో మాధవరం ఎస్ఐ విజయ్ కుమార్, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.



# గోదావరి లో పార్వతీ పరమేశ్వరుల ఘనంగా జరిగిన తెప్పోత్సవం

**- భక్తిశ్రద్ధలతో చైర్మన్ గోవిందరాజు**

**నర్సాపురం ఫిబ్రవరి 16 నీలగిరి వార్త**

నర్సాపురం పంటి రేవు వద్ద వేంచేసియున్న శ్రీ పార్వతి అమరేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ తిరుమనీ గోవిందరాజులు మరియు ధర్మ కర్తలు వారి ఆధ్వర్యంలో శివరాత్రి మహోత్సవ సందర్భంగా రెండవ రోజు పార్వతీ పరమేశ్వరుని గోదావరి హంస వాహనంపై మీరు మెట్లు గొలుపే లైటింగ్లతో సన్నాయి మేళ తాళాలతో పార్వతీ పరమేశ్వరులను తెప్పోత్సవం గోదావరి నదిలో అత్యంత అద్భుతంగా భక్తులకు కనువిందు చేస్తూ గోదావరిలో విహారయాత్ర ను ఆలయ అర్చకులు మల్లికార్జున శర్మ సారధ్యంలో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొన్నారు.



# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన టిడిపి యువ నాయకులు రాజారెడ్డి

**మంత్రాలయం, ఫిబ్రవరి 16 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల పరిధిలో గల చట్నీహళ్లి గ్రామంలో బీరలింగశ్వర దేవర సందర్భంగా క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహిస్తూ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన జట్టుకు మొదటి బహుమతిగా 25000.రూ మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణ రెడ్డి తనయులు యువ నాయకులు ఎన్.రాజా రెడ్డి అందజేశారు. అనంతరం రాజారెడ్డి మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ మా కుటుంబం అండగా ఉంటామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చేపల నాగేష్ , సీనియర్ నాయకులు మేకల మల్లేష్, పెద్దలక్ష్మయ్య, డిలర్ గోపాల్, విద్యాకమిటి చైర్మన్ పరమేష్, గ్రామ అధ్యక్షులు నరసింహులు, వీరేష్, రామ్మూర్తి, రామాంజులు,హనుమయ్య, రామకృష్ణ, నాగరాజు, వెంకట్రామా గౌడ్, హనుమంతు, జయరాముడు, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.



# భక్తిభావం అలవర్చుకోవాలి బాల బ్రహ్మానంద సరస్వతి

**ఐ.పోలవరం, ఫిబ్రవరి 16, నీలగిరి వార్త**

ప్రతి ఒక్కరు భక్తి భావాలు అలవర్చుకొని ఆధ్యాత్మిక చింతనతో మెలిగినప్పుడే పరి పూర్ణవంతుడు అవుతారని నైమిశారణ్య పీఠాధిపతి ఆధ్యాత్మిక ప్రవచన కర్త పరమపూజ్య శ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి అన్నారు. మహాశివరాత్రి మహోత్సవాలలో భాగంగా రెండ వరోజు సోమవారం మురమళ్ల వీరేశ్వర స్వామి వారి ఆలయంలో ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు.శివ తత్వాన్ని భక్తులకు బోధించారు.సనాతన ధర్మ విశిష్టత, వేదాలు, గ్రంధాలకు ఉన్న ప్రాముఖ్యతను, మహాశివరాత్రి, మారేడు వృక్షం విశిష్టత గురించి వివరించారు. తొలుత వీరిని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం అందించారు. దుశ్శాలువతో సత్కరించి స్వామి వారి చిత్రపటం అందించి సత్కరించారు. చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ ఏర్పాట్లు పర్యవేక్షించారు.






# 26న ఉదయ్‌పూర్‌లో రష్మిక, విజయ్‌ల పెళ్లి

## మార్చి4న హైదరాబాద్‌లో రిసిప్షన్ అంటూ ప్రచారం

టాలీవుడ్‌లో హిట్ ఫెయిర్ హీరో విజయ్ దేవరకొండ- హీరోయిన్ రష్మిక మందన్న పెళ్లి వార్తలు ఇప్పుడు మరింత జోరందుకున్నాయి. వీరు వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారనే ప్రచారం సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతోంది. ఫిబ్రవరి చివరి వారంలో వీరి పెళ్లి జరగనుందనే టాక్ ఇండస్ట్రీలో సెన్సేషన్ సృష్టిస్తోంది. రాజస్థాన్‌లోని అందమైన నగరం ఉదయ్‌పూర్ లోని ఓ రాయల్ ప్యాలెస్‌లో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య సింపుల్‌గా పెళ్లి వేడుక జరపాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 26 తేదీని ముహూర్తంగా ఖరారు చేసినట్లు ఇండస్ట్రీలో చర్చ నడుస్తోంది. ఈ వేడుకను గోప్యంగా ఉంచేందుకు ఎంత ప్రయత్నించినా సోషల్ మీడియాలో సమాచారం లీక్ అవుతూనే ఉండటం గమనార్హం. పెళ్లి వేడుక ఉదయ్‌పూర్‌లో సాదాసీదాగా జరిగినా, అసలు హంగామా మాత్రం హైదరాబాద్ లోనే ఉండబోతుందని టాక్. మార్చి 4న నగరంలోని ప్రముఖ వేదికలో సినీ, రాజకీయ ప్రముఖుల కోసం భారీ రిసెప్షన్ నిర్వహించనున్నట్లు సమాచారం. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌కు చెందిన పలువురు స్టార్ సెలబ్రిటీలు ఈ వేడుకకు హాజరవుతారని అంచనాలు వ్యక్తమవుతున్నాయి.ఇటీవల విజయ్ దేవరకొండ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఆహ్వాన పత్రిక అందించారనే ప్రచారం ఈ పెళ్లి వార్తలకు మరింత బలం చేకూర్చింది. తాజాగా విజయ్ దేవరకొండ వెడ్డింగ్ కార్డ్ నెట్టింట వైరల్ అవుతుంది. ఇది చాలా సింపుల్‌గా కనిపిస్తుంది. ఈ ఇన్విటేషన్ ప్రకారం వారి వివాహం ఫిబ్రవరి 26న వివాహవం జరగనుందని అర్థమవుతుంది. రష్మిక - విజయ్‌లతో కలిసి పని చేసిన దర్శకులు, టెక్నీషియన్లు, సన్నిహితులు కూడా ఈ వేడుకలో పాల్గొనే అవకాశముందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సెలబ్రిటీ వెడ్డింగ్ రిసెప్షన్‌కు ప్రముఖ దర్శకులు, నిర్మాతలు, స్టార్ హీరోలు హాజరవుతారనే అంచనాలు ఉన్నాయి.




# ఫౌజీ షూటింగ్‌లో ప్రభాస్‌కు గాయం

ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం ఫౌజీ షూటింగ్‌లో స్వల్ప ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. గుర్రపు స్వారీ సన్నివేశం చిత్రీకరణ సమయంలో ప్రభాస్ కింద పడిపోవడంతో చేతులకు చిన్న గాయాలు అయినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. చిత్ర బృందం వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించగా, గాయాలు తీవ్రంగా లేవని తెలిసింది. వైద్యులు ఒకటి రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం ప్రభాస్ సురక్షితంగానే ఉన్నారని, త్వరలోనే మళ్లీ షూటింగ్‌లో పాల్గొననున్నారని యూనిట్ తెలిపింది. ఈ వార్తతో అభిమానులు తొలుత ఆందోళన చెందగా, గాయాలు చిన్నవేనని తెలిసి ఊపిరి పీల్చుకున్నారు. 'ఫౌజీ' చిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో సీతారామంతో ప్రశంసలు అందుకున్న ఆయన, ఈసారి మరింత ఎమోషన్‌తో కూడిన యాక్షన్ డ్రామాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారని టాక్. ఈ సినిమాలో ప్రభాస్ బ్రిటిష్ సైనికుడి పాత్రలో కనిపించ నున్నారని సమాచారం. దేశభక్తి, ప్రేమ, త్యాగం వంటి అంశాలతో కథ నడుస్తుందని తెలుస్తోంది. గుర్రపు స్వారీతో కూడిన హై వోల్టేజ్ చేజింగ్ సన్నివేశం సినిమాకే హైలైట్‌గా నిలవనుందని, భారీ సెట్స్ మరియు విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సన్నివేశాలను రూపొందిస్తున్నారని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్రంలో ఇమాన్వీ ఇస్మాయిల్ హీరోయిన్‌గా నటిస్తోంది.




# మార్చిలో రానున్న ఉస్తాద్ భగత్ సింగ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న భారీ మాస్ ఎంటర్‌టైనర్ ఉస్తాద్ భగత్ సింగ్ విడుదలకు సన్నద్ధమవుతోంది. ఇప్పటికే ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో రాశి ఖన్నా, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తుండగా, మాస్ కమర్షియల్ చిత్రాలకు కేరాఫ్ గా ఉన్న ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. సంగీత బాధ్యతలను రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ చేపట్టారు. మార్చి 26న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రమోషన్ కార్యక్రమాలను చిత్రబృందం మరింత వేగవంతం చేసింది. ఇటీవల విడుదలైన 'దేఖ్ లేంగే సాలా' లిరికల్ వీడియో అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. సోషల్ మీడియాలో ఈ పాటకు భారీ స్పందన లభించగా, అనేక మంది అభిమానులు వాట్సాప్ స్టేటస్‌లుగా కూడా పెట్టుకున్నారు. పవన్ కళ్యాణ్ మాస్ స్క్రీన్ ప్రెజెన్స్‌కు దేవిశ్రీప్రసాద్ అందించిన ఎనర్జిటిక్ బీట్‌లు జత కావడంతో ఈ సాంగ్ ట్రెండింగ్‌లో నిలిచింది. మొదటి పాట సూపర్ హిట్ కావడంతో సినిమా మీద హైప్ మరింత పెరిగింది. ఇప్పటికే మొదటి సాంగ్ సక్సెస్ కావడంతో రెండో పాట కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో చిత్రబృందం 'ఆరా ఆఫ్ ఉస్తాద్' అనే రెండో సాంగ్‌ను ఈ నెల 22న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రకటనతో పాటు విడుదల చేసిన పోస్టర్ ప్రత్యేక డిజైన్‌తో ఉండి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పవన్ కళ్యాణ్ స్టైలిష్ లుక్, మాస్ అటిట్యూడ్ పోస్టర్‌లో హైలైట్ కావడంతో అభిమానుల్లో ఉత్సాహం మరింత రెట్టింపైంది. గతంలో పవన్ కళ్యాణ్ ? హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వచ్చిన గబ్బర్ సింగ్ బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే. ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించి పవన్ కెరీర్‌లో ప్రత్యేక స్థానం సంపాదించింది. అదే కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో 'ఉస్తాద్ భగత్ సింగ్' కూడా మాస్ హిట్ అవుతుందనే నమ్మకం అభిమానుల్లో బలంగా కనిపిస్తోంది.

# ప్రమోషన్స్ పూర్తి చేసుకున్నాక టైటిల్ వివాదాలు

సినిమా ప్రమోషన్లన్నీ పూర్తి చేసుకున్నాక, సరిగ్గా సెన్సార్ సర్టిఫికేట్ వచ్చే సమయంలో టైటిల్ మార్చాల్సి రావడం నిర్మాతలకు పెద్ద తలనొప్పిగా మారింది. తాజాగా యంగ్ హీరో సుహాస్ నటించిన సినిమా కూడా ఇదే సమస్యను ఎదుర్కొంది. కేవలం సుహాస్ మాత్రమే కాదు, ఈ మధ్య కాలంలో మరికొన్ని చిన్న సినిమాలు కూడా సెన్సార్ అ÷-జబెక్షన్స్ వల్ల పేర్లు మార్చుకున్నాయి. సుహాస్, శివానీ నగరం జంటగా నటించిన చిత్రం 'హే భగవాన్'. ఈ నెల 20న విడుదలకు సిద్ధమైన ఈ సినిమాపై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. దేవుడి పేరుతో ఉన్న టైటిల్ వల్ల కొన్ని వర్గాల సెంటిమెంట్స్ దెబ్బతినే అవకాశం ఉందని భావించిన బోర్డు, పేరు మార్చాలని సూచించింది. దీంతో మేకర్స్ చేసేదేమీ లేక చివరి నిమిషంలో టైటిల్‌ను 'హే బలవంత్!' గా మార్చారు. ప్రమోషన్లన్నీ పాత పేరుతోనే జరగడంతో ఈ మార్పు సినిమాపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని చిత్ర యూనిట్ ఆందోళన చెందుతోంది. ఇటీవల విడుదలైన 'వానర' చిత్రానికి కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. ఈ చిత్రంలో కుల రాజకీయాలు మరియు సున్నితమైన అంశాలు ఉండటం, టైటిల్ ఏమో హనుమంతుడిని గుర్తు చేసేలా ఉండటంతో సెన్సార్ బోర్డు నో చెప్పింది. దీంతో ఈ సినిమాను 'వనవీర' పేరుతో విడుదల చేయాల్సి వచ్చింది. ప్రమోషన్ల కోసం ఖర్చు పెట్టిన డబ్బు, టైటిల్ రీచ్ అంతా వృథా అయిందని ఆ చిత్ర దర్శకుడు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే శివ కందుకూరి నటించిన 'చాయ్ వాలా' సినిమాకు కూడా సెన్సార్ కష్టాలు తప్పలేదు. ఈ టైటిల్ వాడకూడదని బోర్డు పట్టుబట్టడంతో, చిత్ర యూనిట్ తమ వర్కింగ్ టైటిల్ అయిన 'నవాబ్ కేఫ్'ను ఖరారు చేసింది. తండ్రీ కొడుకుల మధ్య సాగే ఈ ఎమోషనల్ డ్రామా ఫిబ్రవరి 20న కొత్త పేరుతో థియేటర్లలోకి రానుంది. చిన్న సినిమాలకు టైటిల్ అనేది బ్రాండింగ్‌లో కీలక పాత్ర పోషిస్తుంది. ఇలాంటి సమయంలో సెన్సార్ బోర్డు నిబంధనలు చిన్న నిర్మాతలకు భారంగా మారుతున్నాయి.

